# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

శనివారం, 5 అక్టోబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## సన్నాల కొనుగోలుకు కేంద్రాలు!

**హైదరాబాద్:** సన్నాలకు బోనస్ ఇవ్వనున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లలో గోల్‌మాల్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల అమలుకు యంత్రాంగం సిద్ధం అవుతోంది. ఒకే కేంద్రంలో సన్న, దొడ్డు వడ్లు కొనుగోలు చేస్తే సమస్యలు వచ్చే అవకాశం ఉందని సన్నాల కొనుగోలుకు విడిగా కేంద్రాలు ఏర్పాటుచేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇందులో ఏయే రకాలకు బోనస్ వర్తిస్తుందన్న విషయంపై ప్రభుత్వం ఇప్పటికే స్పష్టత ఇచ్చింది.

## లిక్కర్ కేసు: కోర్టుకు హాజరైన కవిత



**ఢిల్లీ:** లిక్కర్ స్కామ్ కేసులో సీబీఐ సీబీఐ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌పై ఢిల్లీ రౌస్ ఎవెన్యూ కోర్టు శుక్రవారం(అక్టోబర్ 4) విచారణ జరిపింది. ఈ విచారణకు హాజరయిన ఎమ్మెల్సీ కవిత, మనీష్ సిసోడియా ఇతర లిక్కర్ కేసు నిందితులు వర్చువల్‌గా హాజరయ్యారు. తదుపరి విచారణను కోర్టు అక్టోబర్ 19కి వాయిదా వేసింది.

# ఒలింపిక్ పతకాలే లక్ష్యం

## అందుకనుగుణంగా నూతన స్పోర్ట్స్ పాలసీ ఉండాలి.. ముసాయిదా పరిశీలన

## ఉన్నతాధికారులతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్:** అద్భుతమైన క్రీడాకారులను తీర్చిదిద్దడంతోపాటు.. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తేవడమే లక్ష్యంగా నూతన క్రీడా విధానాన్ని(స్పోర్ట్స్ పాలసీని) రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 2036 ఒలింపిక్స్‌ను దృష్టిలో పెట్టుకొని కొత్త పాలసీలో లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. అధికారులు తయారుచేసిన ముసాయిదాపై ఆయన శుక్రవారం సచివాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. "వివిధ ఆటల్లో ప్రతిభ ఉన్న యువతను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనేది రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం. దీన్ని నెరవేర్చేందుకు అనుసరించాల్సిన అత్యుత్తమ విధానాలను క్రీడా పాలసీలో పొందుపరచాలి. రాష్ట్రవ్యాప్తంగా వివిధ క్రీడల్లో ప్రతిభావంతులను గుర్తించటం నుంచి వారి చదువులకు ఆటంకం లేకుండా.. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు అవసరమైన శిక్షణ ఇప్పించే క్రమంలో ఎదురయ్యే ఆటుపోట్లన్నీ పరిష్కరించేలా కొత్త పాలసీ ఉండాలి. మన భౌగోళిక - మిగతా 2వ పేజీలో



## ప్రతి కుటుంబానికి ఓ క్యూఆర్ కోడ్

అందరికీ కలిపి ఒక సంఖ్య.. విడివిడిగా మరొకటి..

తుది దశలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పన

తొలుత రేషన్, మహాలక్ష్మి..

తర్వాత ఇతర పథకాల అనుసంధానం



**హైదరాబాద్:** రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి అందించే ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పన కసరత్తు తుది దశకు చేరుకుంది. నాలుగు రాష్ట్రాల్లో అధ్యయనం చేసిన అధికారులు అక్కడ అనుసరిస్తున్న విధానాలను సీఎంకు వివరించారు. వీటిలో మెరుగైన అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ రూపొందిస్తున్న డిజిటల్‌కార్డు దాదాపు ఓ కొలిక్కి వచ్చినట్లు సమాచారం. కార్డులో ఏయే అంశాలు ఉండాలి.. ముందుగా ఏ పథకాలను ఇందులో చేర్చాలన్న విషయాలపై ప్రభుత్వం ప్రాథమికంగా ఓ అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ప్రత్యేకంగా ఓ క్యూఆర్ కోడ్ ఉంటుంది. అదేవిధంగా కుటుంబం మొత్తానికి ఆధార్ తరహాలో ఓ ప్రత్యేక సంఖ్య ఉంటుంది. ఆ కుటుంబంలోని సభ్యులకు

- మిగతా 2వ పేజీలో



## కార్యకర్తలందరికీ న్యాయం చేస్తాం

- పని చేస్తే గుర్తింపు.. దానికి నేనే ఉదాహరణ
- మరో పదేళ్లు అధికారంలో ఉండేది కాంగ్రెస్సే
- రాజకీయాల్లోకి నన్ను తీసుకొచ్చింది డీఎస్సే
- ఎప్పటికీ ఆయనను గురువుగానే భావిస్తాను
- రేవంత్ ఆధ్వర్యంలో హామీలన్నీ నెరవేరుస్తాం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
- నిజామాబాద్‌లో సన్మానం.. బహిరంగ సభ

**నిజామాబాద్, అక్టోబరు 4:** 'కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్యపడొద్దు.. రాబోయే రోజులు మీవే.. అందరికీ పదవులు వస్తాయి.. కొంత ఓపిక పట్టండి.. సీఎం రేవంత్‌రెడ్డి నేను, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి అధికారం రావడానికి కష్టపడ్డాం. కార్యకర్తల కోసం పని చేస్తాం. అందరికీ న్యాయం జరిగే విధంగా చూస్తాం'.. అని టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్ అన్నారు. నిజామాబాద్‌లోని పాత కలెక్టరేట్ మైదానంలో శుక్రవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, పార్టీ ముఖ్య నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు - మిగతా 2వ పేజీలో

## కేసీఆర్‌ది రైతు గుండె.. రేవంత్‌ది రాతి గుండె



### సీఎం మొనగాడు కాదు.. మోసగాడు

### కాంగ్రెస్ హామీల అమలుకు ఢిల్లీలో రాహుల్ ఇంటిని ముట్టడిస్తాం

### తొర్రూరు రైతుధర్నాలో హరీశ్‌రావు

**మహబూబాబాద్:** 'తెలంగాణ సాధించిన కేసీఆర్.. పదేళ్ల పాలనలో రైతు పక్షపాతిగా ఉన్నారు. ఆయనది రైతుగుండె.. కానీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులను మోసగించిన సీఎం రేవంత్‌రెడ్డిది రాతి గుండె'అని మాజీ మంత్రి, బీఆర్ ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అందరికీ రుణమాఫీ చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్న డిమాండ్లతో శుక్రవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో బీఆర్‌ఎస్ రైతు మహాధర్నా నిర్వహించింది. ఈ ధర్నాలో హరీశ్‌రావు మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు కల్లబొల్లి మాటలు చెప్పి, నేనే మొనగాడిని.. రాష్ట్రాన్ని బాగుచేసేది నేనే అని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి అసలు స్వ రూపం బయట పడిందన్నారు. ఆయన మొనగాడు కాదు .. మోసగాడని ప్రజలు గ్రహించారని చెప్పారు. రుణ మాఫీ పై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఒకతీరు.. మంత్రి తుమ్మల మరోతీరు మాట్లాడి రైతులను అయోమయానికి గురి చేస్తున్నారని విమర్శించారు. సీఎం మాటలు నమ్మిన రైతులు రూ.2 లక్షలకు పైగా ఉన్న అప్పులు చెల్లించారని, రుణమాఫీ అవుతుందని అధిక వడ్డీకి డబ్బులు తెచ్చి ఇప్పు డు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన - మిగతా 2వ పేజీలో

## మూసీ ప్రక్షాళనకు కట్టుబడి ఉన్నాం: మంత్రి ఉత్తమ్



**మఠంపల్లి:** మూసీ నదిని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి పునరుజ్జీవం కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ తెలిపారు. సూర్యాపేట జిల్లా మట్టపల్లి క్షేత్రంలోని కృష్ణానదిలో తన తండ్రి పురుషోత్తంరెడ్డి అస్థికలను శుక్రవారం నిమజ్జనం చేసేందుకు కుటుంబ సభ్యులతో వచ్చిన ఆయన అనంతరం విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్, రంగారెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లాలకు జీవనాధారంగా ఉన్న మూసీ దశాబ్దాలుగా ప్రక్షాళనకు నోచుకోక కాలుష్య కాసారంగా మారిందన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో లక్ష ఎకరాలకు సాగు నీరు, వేల మందికి తాగు నీరు అందిస్తున్న నిజాం కాలం నాటి ఈ నది ప్రక్షాళన అనివార్యమని, దీనికి ఈ ప్రాంత ప్రజల మద్దతు ఉందని మంత్రి పేర్కొన్నారు. ప్రక్షాళన తరువాత మల్లన్న సాగర్ నుంచి 2 టీఎంసీల నీటిని గండిపేటకు, అక్కడి నుంచి మూసీకి తీసుకువస్తామన్నారు. ఇందుకోసం గత ప్రభుత్వం మూసీ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేసినా ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని ఆరోపించారు.

## ఆవేశంలో ఉన్నా ఆలోచించి మాట్లాడాలి..

### సురేఖకు డీకే అరుణ చురకలు



**హైదరాబాద్:** రాజకీయాల్లో ఉన్నప్పుడు నోరు జాగ్రత్తగా పెట్టుకుని మాట్లాడాలని కొండా సురేఖకు హితవు పలికారు బీజేపీ ఎంపీ డీకే అరుణ. ఆవేశం వచ్చినా రాజకీయ నాయకులు ఆలోచించి మాట్లాడాలన్నారు. ఒక మహిళను పట్టుకొని, సినిమా కుటుంబాన్ని కించపరిచే విధంగా మాట్లాడం కరెక్ట్ కాదంటూ ఘాటు విమర్శలు చేశారు. మాజీ మంత్రి, ఎంపీ డీకే అరుణ శుక్రవారం చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ క్రమంలో కొండా సురేఖ వ్యాఖ్యలపై స్పందించారు. ఈ క్రమంలో డీకే అరుణ మాట్లాడుతూ.. కొండా సురేఖతో నాకు మంచి అనుబంధం ఉంది. గతంలో ఇద్దరం కలిసి మంత్రులుగా - మిగతా 2వ పేజీలో

## తప్పని తేలితే కూల్చేస్తా..

### సీఎం రేవంత్‌కి కేవీపీ లేఖ



**హైదరాబాద్:** ఫాంహౌస్ చట్టప్రకారమే నిర్మించానని.. నిర్మాణం అక్రమమని తేలితే సొంత ఖర్చులతో కూల్చేస్తానంటూ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు చెప్పారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉంటే మార్క్ చేయండి. ఫాంహౌస్‌కు అధికారులను పంపించాలంటూ సీఎం రేవంత్‌కు లేఖ రాశారు. మూసీ బఫర్ జోన్‌లో నా ఫాం హౌజ్ వస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. వెంటనే అధికారులను పంపి సర్వే చేయించండి. నా ఫాం హౌజ్ బఫర్ జోన్‌లో ఉంటే 48 గంటల్లో నా సొంత ఖర్చులతో కులగొడతాను. మార్కింగ్ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని నా కోరిక. మార్కింగ్ తేదీ, సమయం ముందే ప్రకటించాలి. సర్వే చేసేటప్పుడు నాపై ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్ష నాయకులు, వారి అనుకూల మీడియాను తీసుకొచ్చి సర్వే చేయించండి" అని కేవీపీ లేఖలో పేర్కొన్నారు.

# నెత్తురోడిన దండకారణ్యం



- మృతుల్లో రాష్ట్ర కమిటీ సభ్యుడు కమలేశ్?
- సాయంత్రం వరకు కాల్పులు
- చరిత్రలో రెండో అతి పెద్ద ఘటన
- మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ

## 36 మంది మావోయిస్టుల మృతి.. ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్



హైదరాబాద్, చర్ల: దండకారణ్యం తుపాకీ మోతలతో దద్దరిల్లింది. ఛత్తీస్‌గఢ్ మరోమారు నెత్తురోడింది. నారాయణ్‌పూర్-దంతెవాడ జిల్లా సరిహద్దులో శుక్రవారం మధ్యాహ్నం నుంచి జరిగిన భారీ ఎదురుకాల్పుల్లో 36 మంది మావోయిస్టులు మృతి చెందారు. తొలుత ఏడుగురు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించగా.. అనధికారిక సమాచారం మేరకు.. క్రమేణా మృతుల సంఖ్య 14, 24, 30, 36.. ఇలా పెరుగుతూ వచ్చింది. ఎంతమంది చనిపోయారనే విషయాన్ని పోలీసులు ధ్రువీకరించకపోయినా.. మావోయిస్టు పార్టీ కాయ్-6కు చెందిన శ్రేణులే మృతి చెందినట్లు భావిస్తున్నారు.

2లో

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 5 అక్టోబర్, 2024

# ఒలింపిక్ పతకాలే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితులతోపాటు మన ప్రాంత యువతకు ఆసక్తి ఉన్న క్రీడలకే ప్రాధాన్యమివ్వడం ముఖ్యం. దేశ, విదేశాల్లో ఉన్న కోచ్‌లను రప్పించండి. అక్కడున్న యూనివర్సిటీల సహకారం తీసుకునేలా ఎంవోయూలు చేసుకోండి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో పతకాలు సాధించిన క్రీడాకారులకు ఇచ్చే ప్రోత్సాహకాలకు స్పష్టమైన విధానాన్ని ఖరారు చేయండి” అని అధికారులను సీఎం ఆదేశించారు.

**స్కిల్ యూనివర్సిటీ తరహాలో...**

కొత్తగా నెలకొల్పనున్న క్రీడా విశ్వవిద్యాలయాన్ని... యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీగా తీర్చిదిద్దాలని సీఎం అధికారులను ఆదేశించారు. “గచ్చిబౌలి స్పోర్ట్స్ స్టేడియం ప్రాంగణంలో త్వరలో క్రీడా విశ్వవిద్యాలయం ప్రారంభమవుతుంది. ఏడు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాంగణంలో.. ఇప్పటికే వివిధ క్రీడలకు సదుపాయాలున్నాయి. వాటిని అధునాతనంగా తీర్చిదిద్దండి. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తరహాలోనే క్రీడా విశ్వవిద్యాలయాన్నీ పీపీపీ తరహాలో నిర్వహించాలి. ప్రత్యేకంగా బోర్డును ఏర్పాటు చేసి ఛైర్మన్‌ను నియమించాలి. స్వయం ప్రతిపత్తి ఉండేలా బాధ్యతలు అప్పగించాలి. యూనివర్సిటీలో తొలుత 13 కోర్సులు నిర్వహించాలి.

**హైదరాబాద్‌లో స్పోర్ట్స్ హబ్**

హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం, హకీంపేట స్పోర్ట్స్ స్కూల్, కోట్లవిజయ భాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియం, సరూర్‌నగర్‌ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ సైక్లింగ్ వెలోడ్రమ్ వంటి వాటితో ‘స్పోర్ట్స్ హబ్’ ఏర్పాటు చేయండి. క్రికెట్, హాకీ, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, స్విమ్మింగ్, టెన్నిస్, బ్యాడ్మింటన్, షూటింగ్, బాక్సింగ్, రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, ఆక్వాటిక్స్ క్రీడలను స్పోర్ట్స్ హబ్‌లో పొందుపర్చాలి” అని సీఎం రేవంత్ స్పష్టంచేశారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, జితేందర్‌రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, ప్రభుత్వప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, క్రీడలు, యువజనాభ్యున్నతి శాఖ ముఖ్య కార్యదర్శి వాణీప్రసాద్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి షానవాజ్ ఖాసీం పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యా విధానంలో మార్పు రావాలి: రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి



**హైదరాబాద్:** రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలంటే తెలంగాణ విద్యా విధానంలో మార్పు రావాలని రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. హైదరాబాద్‌లోని ఎస్టీయూ భవన్‌లో శుక్రవారం జరిగిన ఎస్టీయూటీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయుల నుంచి ఆచార్యుల వరకు తరగతి గదుల్లో మొబైల్ ఫోన్లు వాడుతున్నారని చెప్పారు. ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కో తరగతికి ఒక టీచర్ ఉండాలని, అది జరగాలంటే ఒక గ్రామంలో ఉన్న రెండు మూడు పాఠశాలలను విలీనం చేస్తే అయిదుగురు ఉపాధ్యాయులు వస్తారని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నాణ్యమైన విద్య కోసం ఎటువంటి చర్యలు తీసుకోవాలన్న అంశంపై సంఘం నేతల నుంచి అభిప్రాయాలను తెలుసుకున్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.పర్వత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.సదానందంగౌడ్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రణాళికలోని అంశాలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. సమావేశంలో సంఘం నేతలు సదయ్య, ప్రసాద్, గజేందర్, పోల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# హైడ్రా చర్యల నిలిపివేతకు హైకోర్టు నిరాకరణ

## కూల్చివేతలపై కె.ఎ.పాల్ ప్రజాప్రయోజన వ్యాజ్యం

**హైదరాబాద్:** ప్రభుత్వ స్థలాలు, చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లలోని అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా చేపట్టిన చర్యల నిలిపివేతకు హైకోర్టు నిరాకరించింది. స్పష్టమైన అభ్యర్థన లేకుండా గాలిలో ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా కూల్చివేతలు చేపట్టారంటూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఎ.పాల్ వ్యక్తిగత హోదాలో హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. కె.ఎ.పాల్ వాదనలు వినిపిస్తూ.. చెరువుల రక్షణకు హైడ్రా చేపట్టిన చర్యలు అభినందనీయమని, అయితే కూల్చివేతలు నిబంధనల ప్రకారం జరగడంలేదని, పేదవారికో న్యాయం, పెద్దలకో న్యాయం అన్నట్లుగా ఉందన్నారు. నోటీసులు ఇవ్వకుండా బడుగుల ఇళ్లను కూల్చివేసిన హైడ్రా.. సీఎం సోదరుడికి నోటీసులు జారీ చేసి 30 రోజులు దాటినా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. సర్వే నిర్వహించి ఆక్రమణలు గుర్తించాలని, బాధితులకు నోటీసులిచ్చి వారి వివరణ తీసుకోవాలన్నారు. ఈ పిటిషన్‌పై విచారణ ముగిసేదాకా కూల్చివేతలు చేపట్టకుండా ఆదేశాలివ్వాలని కోరగా ధర్మాసనం నిరాకరించింది. ప్రతివాదుల వాదన వినకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమన్న ధర్మాసనం.. కౌంటరు దాఖలు చేయాలని పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి, హైడ్రాకు నోటీసులు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది.

# కేసీఆర్‌ది రైతు గుండె.. రేవంత్‌ది రాతి గుండె

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేవరకు సీఎం రేవంత్‌రెడ్డిని, ప్రభుత్వాన్ని విడిచి పెట్టేది లేదని హరీశ్ అన్నారు. హామీల అమలుకు దసరా తర్వాత ఢిల్లీలోని రాహుల్‌గాంధీ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. మంత్రుల్ని, ఎమ్మెల్యేలను నిలదీయాలని ఆయన పిలుపు నిచ్చారు. కాగా, ధర్నా సందర్భంగా ఓ తొండ తాటికొండ రాజయ్య చొక్కాలోకి వెళ్లడంతో కార్యకర్తలు అప్రమత్తమై దానిని తీసివేశారు. దీంతో కొంతసేపు నవ్వులు విరిశాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదనాచారి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత తదితరులు పాల్గొన్నారు.

# నేను సింహాన్ని.. నాగార్జున సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్:** మంత్రి కొండా సురేఖతో వివాదం వేళ నటుడు అక్కినేని నాగార్జున మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఓ మీడియా ఛానల్ ప్రతినిధితో ఆయన మాట్లాడారు. ‘నేను ఎప్పుడూ బలమైన వ్యక్తిని. తమ కుటుంబాన్ని కాపాడుకునే విషయంలో నేను సింహాన్ని. క్లిష్ట సమయంలో మాకు తెలుగు చిత్ర పరిశ్రమ మొత్తం అండగా నిలబడింది. ఇదంతా మా నాన్న అక్కినేని నాగేశ్వర రావు గారి ఆశీర్వాదంగా భావిస్తున్నాను’ అని నాగార్జున పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. అక్కినేని నాగార్జున ఫ్యామిలీపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై ఇప్పటికే నాగార్జున పరువునష్టం దావా వేశారు. తన కుటుంబ పరువుకు భంగం కలిగించారని.. తమ కుంటుంబ సభ్యుల గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఆమె వ్యాఖ్యలు చేశారంటూ పిటిషన్ దాఖలు చేశారు. మంత్రి కొండాసురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ నేడు విచారణకు రాగా.. నాంపల్లి కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో నాగార్జున మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేయడం రెండు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# కార్యకర్తలందరికీ న్యాయం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎన్నో ఏళు కార్యకర్తలు కష్టపడ్డారని గుర్తు చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వారందరినీ గెలిపించే బాధ్యత పార్టీతోపాటు సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల ఛైర్మన్లు తీసుకుంటారని తెలిపారు. పనిచేసే కార్యకర్తలకు, నేతలకు ఏదో విధంగా పదవులు దక్కేలా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గడపగడపకూ తీసుకెళ్లాలని, స్థానిక ఎన్నికల కోసం ఇప్పటి నుంచే కష్టపడాలని సూచించారు. వచ్చే పదేళ్లు కాంగ్రెస్సే అధికారంలో ఉండేలా అందరం కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. రాహుల్‌గాంధీని దేశ ప్రధానిని చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందనడానికి తానే ఉదాహరణ అని చెప్పారు. ఒకప్పుడు కరాటే మాస్టర్‌గా పని చేసుకుంటున్న తనను.. డి.శ్రీనివాస్ తనను రాజకీయాల్లోకి తీసుకువచ్చారని గుర్తు చేశారు. తన రాజకీయ జీవితంలో పలు దఫాలు డీఎసను వ్యతిరేకించినా.. ఎప్పటికీ ఆయన్ను గురువుగానే భావిస్తానని తెలిపారు. తాను పీసీసీ అధ్యక్షుడిని అవుతానని కలలో కూడా ఊహించలేదన్నారు. ఈ అవకాశం కల్పించిన అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గేకు ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు. టీపీసీసీ అధ్యక్ష పదవికి తనతోపాటు మధుయాష్కీ, లక్ష్మణ్‌కుమార్ పోటీ పడ్డారని, తనకు పదవి దక్కాక వారు కూడా తనకు శుభాకాంక్షలు తెలిపారని చెప్పారు. మూడేళ్ల క్రితం రేవంత్‌రెడ్డిని పీసీసీ అధ్యక్షుడిగా, తనను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించినప్పుడు సమన్వయంతో పని చేశానని, ఇప్పుడూ అదే తీరులో ముందుకు సాగుతానని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి టీమ్‌లో మంచి మంత్రులు ఉన్నారని, కష్టమైనా.. పథకాలు అమలు చేస్తున్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను తిరిగి చెల్లిస్తూనే.. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని చెప్పారు. పార్టీ పదవుల్లో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 61శాతం దక్కేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. దేవుళ్లు, మతాల పేరిట కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ రాజకీయాలు చేయలేదని మహేశ్‌గౌడ్ గుర్తు చేశారు. మతాలు, కులాల పేరిట ప్రజలను రెచ్చగొట్టడం ద్వారా కేంద్రంలో బీజేపీ మూడో సారి అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. పదేళ్లలో సామాన్య ప్రజల కోసం మోదీ ఏం చేశారని నిలదీశారు. పదేళ్లపాటు పాలించిన కేసీఆర్.. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని దుయ్యబట్టారు.

**పార్టీ కోసం పని చేసిన వ్యక్తి మహేశ్‌గౌడ్**

సామాన్య కార్యకర్త నుంచి పీసీసీ అధ్యక్షుడి వరకూ ఎదిగిన మహేశ్‌గౌడ్ జీవితాన్ని కార్యకర్తలు ఆదర్శంగా తీసుకోవా లని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సూచించారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి మహేశ్‌గౌడ్ అని కొనియాడారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేశామని, త్వరలోనే పంటల బీమా పథకాన్ని తీసుకొస్తా మన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. దసరాలోపే ప్రతీ కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డు అందిస్తామన్నారు. రేషన్‌తోపాటు అన్ని సంక్షేమ పథకాలకు ఈ కార్డు ఉపయోగపడు తుందన్నారు. క్రమశిక్షణతో పనిచేస్తే తగిన గుర్తింపుతో పాటు అవకాశాలు వస్తాయని, దానికి మహేశ్‌గౌడే ఉదాహరణ అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఆరు గ్యారంటీలను తప్పనిసరిగా అమలు చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీల నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెసలో కష్టపడ్డ వారికి అవకాశాలు వస్తాయని మంత్రి కొండా సురేఖ అన్నారు. మహేశ్‌గౌడ్, పొన్నం ప్రభాకర్, తాను కలిసి ఎన్ఎసయూఐలో పని చేశామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గుర్తు చేశారు. ఏళ్ల తరబడి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ ప్రజల పక్షాన పోరాడామ న్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెసను గెలిపించాలని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ పిలుపునిచ్చారు. పని చేసే కార్యకర్తలకు అవకాశాలు ఇస్తామని భరోసాఇచ్చారు. కాగా, నిజామాబాద్‌కు వచ్చిన మంత్రి తుమ్మల.. మార్గమధ్యలో డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి)గ్రామంలోని మాజీ మంత్రి మండవ వెంకటేశ్వ రరావు ఇంటికి వెళ్లారు. మండవ కుటుంబసభ్యులతో కలిసి భోజనం చేశారు. కాగా, మహేశ్‌గౌడ్ నిజామాబాద్ వెళ్లడంతో గాంధీభవన్‌లో నిర్వహించే మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం వాయిదా పడింది. ప్రజలు, కార్యకర్తలు సోమవారం గాంధీభవన్‌కు వచ్చి విజ్ఞప్తులు అందించాలని టీపీసీసీ సూచించింది.

# ప్రతి కుటుంబానికి ఓ క్యూఆర్ కోడ్

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కొక్కరికి విడివిడిగా ప్రత్యేక సంఖ్య ఇస్తారు. కార్డుపై కుటుంబ యజమాని ఫొటో కూడా ఉంటుంది. కుటుంబ యజమానిగా మహిళనే గుర్తించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో కార్డుపై వారి ఫొటోనే ఉండనున్నట్లు తెలుస్తోంది.

**రేషన్, ఆరోగ్యం, పింఛన్.. అన్నింటికీ ఒకటే**

ప్రస్తుతం రాష్ట్రంలో రేషన్‌కు ఒకటి.. ఆరోగ్యానికి మరోటి.. ఇతర పథకాలకు ఇంకోటి.. ఇలా వేర్వేరుగా కార్డులు ఉన్నాయి. ఇక నుంచి ఒకే కార్డులో లబ్ధిదారులు అర్హత కలిగిన అన్ని సంక్షేమ పథకాల వివరాలు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డును తీసుకువస్తోంది. ఒకే రాష్ట్రం.. ఒకే కార్డు(వన్ స్టేట్. వన్ డిజిటల్ కార్డ్) విధానంతో ముందుకు వెళుతోంది. పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ కన్వీనర్‌గా సీనియర్ అధికారులతో ప్రత్యేక కమిటీ వేసింది. అధికారుల బృందం సెప్టెంబరు 25 నుంచి 27 వరకు రాజస్థాన్, కర్ణాటక, హరియాణా, మహారాష్ట్రల్లో అధ్యయనం చేసి వచ్చి సీఎంకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. గత పది రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్డుల రూపకల్పనపై ఉన్నతాధికారులతో ఐదారు సమావేశాలు నిర్వహించారు. అక్కడి వాటిలో మేలైన అంశాలను తీసుకుంటూ కార్డు రూపకల్పన దాదాపు కొలిక్కి వచ్చినా కొంతమేర మార్పుచేర్పులు జరిగే అవకాశాలున్నాయి. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్టు సర్వేను ఈనెల 3న సీఎం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ కార్డులో తొలుత రేషన్, మహాలక్ష్మి పథకాల లబ్ధిదారులను అనుసంధానం చేయనున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో ఇప్పటికే 89 లక్షలకుపైగా రేషన్ కార్డులున్నాయి. తొలుత ఈ కార్డులు, అందులో లబ్ధిదారుల్ని డిజిటల్ కార్డుల్లో చేరుస్తారు. కొత్తగా ఇచ్చే రేషన్ కార్డుల వివరాల్ని ఆ తర్వాత చేర్చనున్నట్లు సమాచారం. అదేవిధంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ అమలవుతోంది. వీరి వివరాల్ని కూడా డిజిటల్ కార్డులో తొలి దశలోనే అనుసంధానించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆ తర్వాత రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, పింఛన్ల పథకాలు, లబ్ధిదారుల్ని డిజిటల్ కార్డులో చేర్చే అవకాశాలున్నాయి.

**కార్డు ఎలా పనిచేస్తుందంటే..**

రేషన్ దుకాణానికి వెళ్లి అక్కడ ఫ్యామిలీ డిజిటల్ కార్డులోని క్యూఆర్ కార్డును స్కాన్ చేస్తే.. ఆ కుటుంబానికి రేషన్ కార్డు ఉందా? లేదా? ఉంటే కార్డు రకాన్ని బట్టి అందులో ఎంతమంది పేర్లు ఉన్నాయి.. వారికి ఎన్ని కిలోల బియ్యం, గోధుమలు, చక్కెర ఇవ్వాలి.. ఈ వివరాలన్ని తెలిసిపోతాయి. ఇదే కార్డుతో ఆసుపత్రికి వెళ్తే రాజీవ్ ఆరోగ్యశ్రీకి అర్హులా లేదా.. తెలుస్తుంది. ఆర్టీసీలో మహిళల ఉచిత ప్రయాణానికీ ఈ కార్డు ఉపకరిస్తుంది. ఉదాహరణకు ఒక కుటుంబంలో తల్లి, ఇద్దరు కుమార్తెలు ఉంటే.. ముగ్గురు మూడు ఆధార్ కార్డులు పట్టుకుని ప్రయాణించాలి. అదే ఈ కార్డులోని క్యూర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ కుటుంబంలో ఉచిత ప్రయాణానికి అర్హులైన వారి వివరాలన్నీ వస్తాయి. అదేవిధంగా భవిష్యత్‌లో ఏదైనా పథకం కోసం దరఖాస్తు చేయాల్సి వస్తే పదేపదే ఆధార్ సమర్పించడం వంటి వ్యయప్రయాసలు ఉండవని ఓ అధికారి తెలిపారు. డిజిటల్ కార్డులోని ఆ కుటుంబసభ్యుడి, సభ్యురాలి యూనిక్ సంఖ్యను నమోదు చేస్తే సరిపోతుందన్నారు.

# మూసీకి కాసులు.. రైతులకు పైసల్లేవా?

## రేవంత్‌కు కేటీఆర్ హెచ్చరిక



**హైదరాబాద్:** తెలంగాణలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతీ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అలాగే, రైతుల రుణమాఫీ విషయంలో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరిగినా ఊరుకోమని కాంగ్రెస్ సర్కార్‌ను హెచ్చరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ వార్నింగ్ ఇచ్చారు. తాజాగా ఓ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ.. రైతులు పండించిన దొడ్డు వడ్లకు రూ.500 బోనస్ వెంటనే చెల్లించాలి. ఈరోజు జరిగిన సమావేశంలో ప్రభుత్వం కేవలం సన్న వడ్లకే 500 రూపాయలు బోనస్ అని ప్రకటించడం కరెక్ట్ కాదు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి. మూసీ ప్రక్షాళన కోసం రూ.లక్షా 50వేల కోట్లు అంటున్న ముఖ్యమంత్రికి రైతులకు రైతు భరోసాకి, దొడ్డు వడ్ల బోనస్‌కు పైసలు లేవా?. లక్షలాది మంది రైతులకు పంగనామాలు పెడతామంటే ఊరుకోం. వానాకాలం సీజన్ పూర్తవుతున్నా రైతు భరోసా ఊసేలేదు. మీ ముడుపుల మూసీ కోసం రూ.లక్షా 50 వేల కోట్లు ఉంటాయి కానీ.. రైతులకు ఇచ్చేందుకు డబ్బులు లేవా?. ఇప్పటికైనా అవినీతి ఆలోచనలు మానేసి రైతులకిచ్చిన హామీలపై దృష్టి పెట్టండి. రైతు రుణమాఫీ విషయంలో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరిగినా ఊరుకోం’ అంటూ హెచ్చరించారు.

# రుణమాఫీపై శ్వేతపత్రం ఇవ్వాలి: ఏలేటి




**యాదాద్రి:** రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రుణమాఫీ పూర్తైందని సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాలు చెప్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 60% మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం చందుపట్ల పీఏసీఎస్ వద్ద ఆయన దీక్ష చేపట్టారు. సీఎం రేవంత్ రేవంత్ రుణమాఫీ పూర్తైందని చెప్తుంటే.. ఆ శాఖ మంత్రి మాత్రం ఇంకా రూ.11వేల కోట్లు మాఫీ కావాల్సి ఉందని చెప్తున్నారని గుర్తు చేశారు. చందుపట్ల పీఏసీఎసలో రూ.42కోట్ల రుణమాఫీ జరగాల్సి ఉండగా, కేవలం రూ.7కోట్లు మాత్రం విడుదలయ్యాయని తెలిపారు. రైతుల ఖాతాలో జమ కాలేదని తెలిపారు.

# నెత్తురోడిన దండకారణ్యం

(మొదటి పేజీ తరువాయి)

వీరిలో మావోయిస్టు పార్టీ దండకారణ్యం రాష్ట్రకమిటీ సభ్యుడు, విజయవాడకు చెందిన జోరిగె నాగరాజు అలియాస్ రామకృష్ణ అలియాస్ కమలేశ్ అలియాస్ విష్ణు (52) ఉన్నట్లు నిఘావర్గాలు అనుమానిస్తున్నాయి. నారాయణ్‌పూర్, దంతెవాడ జిల్లాల నుంచి గురువారం డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్‌ఫోర్స్ (ఎస్‌టీఎఫ్)కు చెందిన సంయుక్త బలగాలు ఓర్చా, బర్సూర్, గోవెల్, నెందూర్, తుల్‌తులి అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ ఆపరేషన్‌కు బయలుదేరి వెళ్లాయి. నెందూర్–తుల్‌తులి అడవుల్లో శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు ప్రారంభమయ్యాయి. చీకటి పడేవరకు ఇవి కొనసాగాయి. సాయంత్రానికి 14 మంది మావోయిస్టుల మృతదేహాలను పోలీసులు గుర్తించారు. సంఘటన స్థలం వద్ద ఏకే–47, ఎస్ఎల్ఆర్ తుపాకులు తదితర 36 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఎదురుకాల్పుల ఘటనను నారాయణ్‌పూర్ ఎస్పీ ప్రభాత్‌కుమార్ ధ్రువీకరించారు. దీనిపై బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ ఇరు జిల్లాల ఎస్పీల నుంచి ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ దిశానిర్దేశం చేస్తున్నారు. కూంబింగ్ కొనసాగుతున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

# ఆవేశంలో ఉన్నా ఆలోచించి మాట్లాడాలి..

(మొదటి పేజీ తరువాయి)

పనిచేశాం. కానీ, ఒక సినీ కుటుంబంపై ఆమె చేసిన ఆరోపణలు అభ్యంతరకరం. సిని మా పరిశ్రమలో ఆ కుటుంబానికి ప్రత్యే క పేరు ఉంది. ఎవరి వ్యక్తిగత విషయాలతో రాజకీయాలు ముడిపెట్టడం సరికాదు. రాజకీయాల్లో ఉన్నప్పుడు నోరు జాగ్రత్తగా పెట్టుకొని మాట్లాడాలి. ఒకసారి మాట్లాడి మళ్లీ వెనక్కు తీసుకోలేము. రాజకీయ నాయకులు ఆవేశం వచ్చినా ఆలోచించి మాట్లాడాలి. ఒకరి మీద కోపం ఇంకొకరి మీద తీయడం సరికాదు. ఒక మహిళను పట్టుకొని, సినిమా కుటుంబాన్ని కించపరిచే విధంగా మాట్లాడం కరెక్ట్ కాదు. భాగ్యలక్ష్మి అమ్మవారి ఆగ్రహానికి రేవంత్ ప్రభుత్వం గురికావద్దు. అమ్మవారి ఆలయం దగ్గర మహిళలు బతుకమ్మ ఆడటానికి కోర్ట్ పర్మిషన్ తీసుకోవాల్సి వచ్చింది. తెలంగాణలో మళ్లీ నియంతృత్వ పాలనా సాగుతుంది’ అంటూ కామెంట్స్ చేశారు.

# ఎన్నికల హామీలు విఫలమై హైడ్రా.. చివరకు సినీ తారలు: జగదీష్ రెడ్డి



**సూర్యాపేట:** తెలంగాణ మంత్రి కొండా సురేఖ మాటలు ఆమె మానసిక స్థితిపై అనుమానాలు వచ్చేలా ఉన్నాయని ఎద్దేవా చేశారు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి. ఇదే సమయంలో మంత్రు ల వెనుక సీఎం రేవంత్ ఉండి ఇలా వారితో మాట్లాడిస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీలు విఫలమై హైడ్రా.. అలాగే, హైడ్రా విఫలమై సినీ తారల అంశం తెరపైకి తెస్తున్నారని ఆసక్తికర కామెంట్స్ చేశారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో స్థాయిలేని వారికి మంత్రి రావడంతో అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. ఎవరో ఆకతాయిలు సోషల్ మీడియాలో చేసిన పనులకు కేటీఆర్‌కు ఏం సంబంధం ఉంది?. రేవంత్ వెనకుండి మంత్రులతో ఇలా మాట్లాడిస్తున్నారు. కొండా సురేఖ మాటలు సొంత పార్టీ నాయకులు సైతం సిగ్గుపడేలా ఉన్నాయి. హామీల అమలులో విఫలమై కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోంది. హామీలు విఫలమై హైడ్రాను ముందుకు తెచ్చారు. హైడ్రా కూడా విఫలం కావడంతో సినీ తారల అంశం తెరపైకి తెస్తున్నారు. రేవంత్ డైవర్షన్ రాజకీయాలతో కుటుంబాలు నాశనం అయ్యేలా ఉన్నాయి. కేసీఆర్ కనపడటం లేదంటే కొండా మురళీ కనపడటంలేదని కొందరు మీమ్స్ పెడుతున్నారు. మనుషులను మాయం చేసే చరిత్ర మీది. చిల్లర మాటలు అనడం, అనిపించుకోవడం ఎందుకు. మంత్రి కోమటిరెడ్డి మానసిక స్థితి కూడా సరిగా లేదు.



## దేవినవరాత్రులు చెడుపై మంచి విజయం సాధించడానికి సూచకం

**– నీలం మధు ముదిరాజ్**

పటాన్ చెరు: చెడుపై మంచి విజయం సాధించడానికి ప్రజలు దేవినవరాత్రులు నిర్వహించి విజయదశమి జరుపుకుంటారని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు, చిట్కుల్ తన ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్గామత మండపం వద్ద సతీసమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారు ఈ దేవినవరాత్రులలో వివిధ అలంకారాలతో భక్తులకు కోరిన కోరికలు తీర్చే దేవతగా కొలువుదీరుతారని ఆయన తెలిపారు, భక్తులు దేవి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తే సమాజంలో చెడుపై మంచి విజయం సాధిస్తుందని విశ్వశిస్తారని నీలం మధు తెలిపారు.

## దివ్యాంగుడికి ఎమ్మెల్యే జిఎంఆర్ చేయూత

**సొంత నిధులతో ఆటో అందజేత**

**మరోసారి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**



పటాన్చెరు : పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో కుటుంబ సభ్యులను కోల్పోయి వెన్నుపూస గాయంతో ఉపాధి లేక.. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దివ్యాంగుడికి అండగా నిలిచారు. సొంత నిధులతో ఆటో అందించి తన ఉదారతను చాటుకున్నారు. గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదంలో తన కుటుంబ సభ్యులను సైతం కోల్పోయాడు. తల్లితో కలిసి జీవనం కొనసాగిస్తున్నాడు. ప్రమాదంలో వెన్నుపూసకు గాయం కావడంతో ఉపాధి లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు.

స్వయం ఉపాధి కల్పించాలని ఇటీవల ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసి విజ్ఞప్తి చేయగా. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ 3 లక్షల రూపాయలు సొంత నిధులు వెచ్చించి ఆటో కొనుగోలు చేశారు. ఈ మేరకు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా విష్ణువర్ధన్ రెడ్డికి ఆటో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని వికలాంగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామని తెలిపారు. గతంలో దేశంలోని మొట్టమొదటిసారిగా నియోజకవర్గ పరిధిలోని దివ్యాంగుల కోసం 400 స్కూటీలు అందించడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెలిమల పిఏసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, షకీల్, తదితరులు పాల్గొన్నారు.




## నిరుద్యోగ మహిళలకు ఉద్యోగ అవకాశం

**ఇబ్రహీంపట్నంలో మెగా జాబ్ మేళ**

**ప్రారంభించిన మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం: అక్టోబర్ 4 (వాయిస్ టుడే) ప్రపంచ ప్రఖ్యాతగాంచిన ఎలక్ట్రానిక్ సంస్థ పాక్స్ కాన్ లో మహిళలకు ఉద్యోగ అవకాశాలు. ఇబ్రహీంపట్నం మండలం, కొంగరకలాన్ రెవెన్యూ పరిధిలో ఏర్పాటు చేస్తున్న పాక్స్ కాన్ ఎలక్ట్రానిక్ సంస్థలో, స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం పాక్స్ కాన్ ఎలక్ట్రాన్ సంస్థ ప్రతినిధులు మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మెగా జాబ్ మేళాను ప్రారంభించారు. మున్సిపాలిటీ, నియోజకవర్గ మహిళలు, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కార్యాలయం వద్ద దరఖాస్తు చేసుకోని ఉద్యోగ అవకాశం పొందాలని తెలిపారు. మహిళల వయస్సు పరిమితి 18 నుంచి 25 సంవత్సరాలు గల నిరుద్యోగ మహిళలు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు, ఇబ్రహీంపట్నం పోలీస్ కమిషనర్ కేపివి రాజు, మున్సిపాలిటీ కమిషనర్ రవీందర్ సాగర్, కౌన్సిలర్ నీళ్ల భాను ఆకుల మమత ఆనంద్, పాక్స్ కాన్ ఎలక్ట్రానిక్ సంస్థ ప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మెరిట్ ఆధారంగా నీట్ లో సీట్లు కేటాయించాలి

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్**

విద్యానగర్:– అక్టోబర్ 04బీ( వాయిస్ టూ డే) మెడికల్ నీట్ కౌన్సిల్ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ మండిపడ్డారు.ఈ సందర్భంగా విద్యానగర్లో ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మెరిట్ ఆధారంగా నీట్ లో సీట్లు కేటాయించాలి రిజర్వేషన్ల ప్రకారం కాదు అన్నారు.జనాభాలో 1.8 శాతం అన్న అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తే బీసీ ఎస్సీ,ఎస్టి విద్యార్థులు నష్టపోతున్నారు.బీసీ,ఎస్సీ,ఎస్టీ జనాభా దామాషా ప్రకారం వారి రిజర్వేషన్ లను వారికి కల్పించి సీట్లు కేటాయించాలి. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండుతో పేదలకు లబ్ధి

**ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి**



ఎల్బీనగర్, వాయిస్ టుడే:– ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు లబ్ధి చేకూరిందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్ల పరిధిలోని పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్ల పరిధిలోని పలువురు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో హాస్పిటల్స్ లో చికిత్స పొందిన అనంతరం వారి యొక్క ఆర్థిక స్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులతో కలిసి తనను సంప్రదించారని తెలిపారు. వెంటనే స్పందించి హాస్పిటల్స్ బిల్లులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించడం జరిగిందని పేర్కొన్నారు. పలువురికి చెక్కులు మంజూరు కావడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే తన కార్యాలయంలో చెక్కులు అందజేశారు. పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయనిధి దోహదపడుతుందని అన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన, అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీఎం సహాయనిది అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సదానంద్ రెడ్డి, జగదీష్ యాదవ్, బైర శంకర్, పండాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

ఎల్బీనగర్: గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం శనివారం అబ్దుల్లాపూర్ మెట్ మండలం బాటాసింగారంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో జరుగుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తెలిపారు. నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార ఏర్లాట్లను శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారులు, పాలకవర్గ సభ్యులతో కలిసి పరిశీలించారు. నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, వ్యవసాయ శాఖ అధికారులు హాజరవుతారని తెలిపారు.





## భగాయత్‌లో ఉన్న కాలనీలను అభివృద్ధి అభివృద్ధి చేస్తాం

**రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– రామంతాపూర్ భగాయత్ లో ఉన్న కాలనీలను జిహెచ్ఎంసి పరిధిలో గుర్తింపు రావాలని విలీనం చేయాలని జిల్లా కలెక్టర్ ని, జిహెచ్ఎంసి కమీషనర్ ని, రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు పలు దఫాలుగా వినతి పత్రం ద్వారా కోరినట్లు ఆమె చెప్పారు. ఇందులో భాగంగా కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ ఉప్పల్ డిసి ఆంజనేయులు, వారి అధికారిక బృందం రామంతపూర్ భగాయాత్ కాలనీలలోని బాలకృష్ణ నగర్, వెంకట సాయినగర్, అన్నపూర్ణ కాలనీ,సాబీరా కాలనీ, సత్యనగర్, లక్ష్మి శ్రీకాంత్ కాలనీ లలో పర్యటించడం జరిగింది. రామంతపూర్ బగాయాత్ లో ఉన్న ఈ యొక్క కాలనీలు జిహెచ్ఎంసి పరిధిలోనే గుర్తించి (విలినం) ఇకముందు ఈ యొక్క కాలనీలకు సంబంధించిన అభివృద్ధి పనులకు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు మాట్లాడుతూ ఈ యొక్క మహత్తరమైన కార్యక్రమానికి సహకరించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కి, ఎంపీ ఈటల రాజేందర్కి, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను ప్రారంభించిన చైర్మన్ మర్రి

ఇబ్రహీంపట్నం: అక్టోబర్ 4 (వాయిస్ టుడే) మున్సిపాలిటీ నిధులతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో పర్యటించిన మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, మున్సిపాలిటీ నిధులతో 2,4,6,11వార్డులో సిసి రోడ్డు, వాటర్ పైప్ లైన్ పనులను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి తను ఎల్లప్పుడు ముందుంటానని, ఎంపీ, ఎమ్మెల్యే నిధులతో త్వరలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కుంట్ల మౌనిక ఉదయపాల్ రెడ్డి, కృష్ణంరాజు, కొప్పు జంగయ్య, రాములు, వసంత మల్లేష్, అధికారులు, డిఈ వెంకన్న, ఏఈ వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నాకు న్యాయం చేయండి

**వేరే మహిళతో ముంబాయిలో కాపురం పెట్టిన భర్త**

**చీకటి గదిలో బంధించి ఇబ్బందులకు గురి చేస్తున్న అత్త, మరిది**

**న్యాయం చేయాలంటూ మీడియాను ఆశ్రయించిన బాధితురాలు సప్పిడి నవ్య**




ఎల్బీనగర్: తనకు పిల్లలు కలగడం లేదనే సాకు చూపించి తన భర్త అక్రమంగా మరో మహిళను పెళ్లి చేసుకున్నాడని, తనను తన భర్త, అత్త, మరిది కలిసి చీకటి గదిలో బంధించి చిత్రహింసలకు గురి చేస్తున్నారని సప్పిడి నవ్య ఆరోపించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ వినాయక నగర్ లో సప్పిడి నవ్య విలేకరులతో మాట్లాడారు. 18 ఏళ్ల క్రితం హయత్ నగర్ వినాయక నగర్ కు చెందిన సప్పిడి లింగారెడ్డితో తనకు వివాహం జరిగిందని తెలిపారు. కొన్నాళ్ళ పాటు సజావుగా సాగిన తమ కాపురంలో కలహాలు మొదలయ్యాయని వివరించారు. తనకు పిల్లలు కలగడం లేదనే సాకును చూపించిన తన అత్త సప్పిడి ముత్తమ్మ తన భర్త లింగారెడ్డికి వేరే అమ్మాయితో బలవంతంగా, అక్రమంగా పెళ్లి చేయించి కాపురం చేయిస్తున్నారని ఆరోపించారు. తన ఇంట్లోనే ఒక చీకటి గదిలో తనను బధించారని పేర్కొన్నారు. తన భర్తను సదరు మహిళతో కలిసి ముంబాయికి పంపించి అక్కడ కాపురం పెట్టించారని ఆరోపించారు. తనకు తన భర్తతో ఉండేలా, తన ఆస్తులు తనకు దక్కేలా చూడాలని ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. భర్త లింగారెడ్డితో పోలీసులు ఫోన్ లో సంప్రదించగా, నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ దసరా పండుగ తరువాత వస్తానని చెప్పినట్లు పోలీసులు తెలిపినట్లు ఆమె వివరించారు. తనకు న్యాయం జరిగేలా చూడాలని మీడియా ప్రతినిధులను వేడుకున్నారు. తనను ఇబ్బందులకు గురి చేస్తున్న భర్త, అత్త, మరిదిలపై చర్యలు తీసుకునేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో బాధితురాలు నవ్య తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఎస్సీ సంక్షేమ హాస్టల్స్‌కు వెంటనే అద్దె భవనాల బకాయిలను మరియు డైట్ బడ్జెట్ను, వర్కర్ల జీతాలను వెంటనే విడుదల చేయాలి



హైదారాబాద్:– అక్టోబర్ 04( వాయిస్ టూడే): తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్ని కలవడం జరిగింది దాని యొక్క ప్రధాన ఉద్దేశం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ సంక్షేమ హాస్టల్స్ లకు వెంటనే అద్దె భవనాల బకాయిలను మరియు ఎనిమిది నెలల డైట్ బడ్జెట్ను వర్కర్ల జీతాలను వెంటనే విడుదల చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది దానికి అతను సానుకూలంగా స్పందించి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కారం చేసే విధంగా ప్రయత్నం చేస్తానని మాకు హామీ ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో టి ఎస్ ఎస్ ఏ వ్యవస్థాపక అధ్యక్షులు కూరెళ్ళ మహేష్ కుమార్ గ్రేటర్ హైదరాబాద్ ఇన్చార్జ్ మేడి నాగరాజు, జనరల్ సెక్రెటరీ సతీష్, మెంబర్ యోగేష్ పాల్గొనడం జరిగింది.

# యువత స్వయం ఉపాధి ద్వారా ఆదాయపు మార్గాల వైపు పయనించడం హర్షణీయం

**గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామంలో హెూటల్ మరియు రియల్ ఎస్టేట్ ఆఫీస్ ప్రారంభించిన నీలం మధు ముదిరాజ్**




వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: అంతకముందు టీపీసీసీ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి మరియు గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ రావు, ప్రతాప్ రెడ్డి తో గుమ్మడిదలలో మర్యాదపూర్వకంగా భేటీ అయి పలు విషయాలపై చర్చించడం జరిగింది. యువత ఉద్యోగం ఒకటే కాకుండా సొంతంగా స్వయం ఉపాధి మార్గాలు ఎంచుకుని ఆదాయం పొందే విధంగా నూతన వ్యాపారాలు ప్రారంభించడం హర్షినియమని కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. గుమ్మడిదల మండలం బొంతపల్లి కామన్ వద్ద దోమడుగు గ్రామానికి చెందిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు భరత్ శెట్టి శ్రీ రాఘవేంద్ర భవన్ హెూటల్ మరియు నాగరాజు నూతన రియల్ ఎస్టేట్ ఆఫీస్ ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి ద్వారా ఆదాయపు మార్గాలు ఎంచుకోవడంతో తమ కాలమీద తామే నిలబడడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు. భారత్ శెట్టి మరియు నాగరాజు ప్రారంభించిన ఈ వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుమలవాసు, నర్సింలు,గారెల మల్లేష్, తుడుం శ్రీనివాస్, రవి చారి, నర్సింలు, వెంకటేష్, శంకర్,బిక్షపతిరెడ్డి, వీరేష్, అశోక్, హుస్సేన్, మోసిన్, సురేష్, శేఖర్,కాంగ్రెస్ కుటుంబ సభ్యులు,ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తధితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శనివారం, 5 అక్టోబరు 2024

# ఎన్నికల్లో పెరుగుతున్న కన్సల్టెన్సీల ప్రభావం

## గీతం చర్చాగోష్ఠిలో వక్తల అభిప్రాయం



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: మన దేశ ఎన్నికల ప్రచారంలో రాజకీయ కన్సల్టెన్సీల ప్రభావం క్రమంగా పెరుగుతూనే ఉందని ప్రముఖ విద్యావేత్తలు, పరిశోధకులు అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ 'భారతదేశంలో ఎన్నికల ప్రచారాలు - పెరుగుతున్న రాజకీయ సలహాదారుల పాత్ర' అనే అంశంపై శుక్రవారం ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ కైలాష్ కున్ని క్రిష్ణన్, లైడెన్ లోని రాయల్ నెదర్లాండ్స్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఏషియన్ అండ్ కరీబియన్ స్టడీస్ లో రీసెర్చి ఫెలో డాక్టర్ విఘ్నేష్ కార్తీక్ కేఆర్ వంటి ప్రముఖ వక్తలు పాల్గొన్నారు.

భారతదేశ ఎన్నికల దశ్యంలో రాజకీయ కన్సల్టెన్సీల పాత్ర పెరగడంపై డాక్టర్ విఘ్నేష్ ప్రధానంగా ప్రసంగించారు. ఈ కన్సల్టెన్సీలు వ్యూహాత్మక వనరుల కేటాయింపు, ఉపన్యాస మెళకువలు, సిబ్బంది నిర్వహణ ద్వారా పార్టీలకు అధికారం ఇస్తాయని, పొలిటికల్ ఎడ్జ్ (2014) వంటి మార్గదర్శకుల నుంచి నేషన్ విత్ నమో (2023-24) వంటి సైద్ధాంతిక కన్సల్టెన్సీలుగా మారడాన్ని విఘ్నేష్ ఉటంకించారు. ఈ మార్పుకు దారితీసే ముఖ్య కారకాలు- మనదేశ అధిక జనాభా, లోతైన ప్రజాస్వామ్యీకరణ, పెరిగిన సాంకేతికత వినియోగం, సగం మంది మాత్రమే తిరిగి ఎన్నికవడంగా ఆయన పేర్కొన్నారు. భారతదేశ ఎన్నికల ఖర్చులు ఇప్పుడు అమెరికాకు పోటీగా ఉన్నాయని, స్థిరమైన అభివద్ధి కార్యక్రమాలు పార్టీలకు ప్రధాన ఆందోళనగా ఉద్భవించాయని చెప్పారు.

భారత రాజకీయ పార్టీలను కేంద్రీకత ఎన్నికల యంత్రాలుగా మార్చడం గురించి ప్రొఫెసర్ కైలాష్ కున్ని విశదీకరించారు. వాటిని బలహీనంగా వ్యవస్థీకతంగా, అతిగా కేంద్రీకరించబడినవిగా ఆయన అభివర్ణించారు. 1989 నుండి రెండు పార్టీల పోటీ నుంచి మూడవ పార్టీ వ్యవస్థ ఆవిర్భావాలను ప్రస్తావించారు. అనేక రాజకీయ పార్టీలు ఇప్పుడు వారి సంస్థాగత నిర్మాణాలు, సిద్ధాంతాలలో చాలా సారూప్యతను కలిగి ఉన్నాయన్నారు. బయటి నిధుల వనరులపై ఎక్కువగా ఆధారపడే రాజకీయ నాయకుల జవాబుదారీతనం గురించి ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్య ప్రక్రియలు, పార్టీ సభ్యుల పాల్గొనే విధానాలను ఎలా ప్రభావితం చేస్తుందో ప్రొఫెసర్ కైలాష్ వివరించారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థుల ఎంపిక పరిణామ స్వభావాన్ని కూడా ప్రస్తావించారు. పార్టీ నాయకత్వం తరచుగా స్వయంగా ఎన్నికల ఖర్చును భరించగల అభ్యర్థులకు ప్రాధాన్యమిస్తోందన్నారు. రాజకీయ పార్టీలలో ప్రజాస్వామ్యం, జవాబుదారీతనంపై ఈ మార్పుల ప్రభావం గురించి ఆలోచించవలసిందిగా హాజరైన వారిని ఆలోచింపజేయడం ద్వారా ప్రొఫెసర్ కైలాష్ తన ప్రసంగాన్ని ముగించారు. ఇద్దరు వక్తలూ పలువురు విద్యార్థులు, అధ్యాపకులు లేవనెత్తిన సందేహాలను నివత్తి చేశారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ మయాంక్ మిశ్రా అతిథులను స్వాగతించగా, నిర్వాహకుడు డాక్టర్ సురేష్ కుమార్ దిగుమర్తి వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.



## అంబర్పేట్ మహంకాళి దేవాలయంలో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

అంబర్పేట, అక్టోబర్ 04బీ( వాయిస్ టూ డే): అంబర్పేట్ మహంకాళి దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. భక్తులు భారీ సంఖ్యలో కుంకుమార్చనలు, హెూమం కార్యక్రమం నిర్వహించారు. బాగ్ అంబర్పేట్ కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్ నారాయణస్వామి అమ్మవారికి ఐదున్నర తులాల బంగారు జడ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి సమర్పించారు, అంబర్పేట్ మహంకాళి దేవాలయంలో అమ్మవారు మహిమలు ఉన్న తల్లిగా కోరిన వరాలు తీర్చే తల్లిగా ప్రతినిత్యం పూజ అందుకునే అమ్మవారు దేవీ నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులు అమ్మ అమ్మవారు వివిధ రూపాలలో దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## పిడుగుపాటుకు మృత్యువాత పడ్డ గొర్రెలు



మంచాల: అక్టోబర్ 4 (వాయిస్ టుడే) ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షానికి పిడుగు పడడంతో ఏడు గొర్రెల మృత్యువాత పడ్డాయి. రంగారెడ్డి జిల్లా, మంచాల మండలం, బండలేమురు గ్రామంలోని దసరాబండ ప్రాంతంలో శుక్రవారం ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షానికి పిడుగు పడడంతో ఏడు గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. దీంతో రైతు ఆవేదనకు గురై ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.

## యోగా ద్వారా మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




పటాన్చెరు : ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగస్వామ్యం కావాలని, యోగా మన మనస్సునే కాదు. శరీరాన్ని కూడా ఆరోగ్యంగా ఉంచుతుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని ముదిరాజ్ భవన్ లో తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 5వ రాష్ట్రస్థాయి యోగ పోటీలను శుక్రవారం ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ఆరోగ్యాన్ని పొందడం, జీవన నాణ్యతను మెరుగుపరచడం వంటి అనేక ప్రయోజనాల కారణంగా యోగ ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిందని తెలిపారు. పాఠశాల స్థాయి నుండి యోగాపై శ్రద్ధ పెరిగేలా కృషి చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన యోగ అభ్యాసనాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, తులసీదాస్, కుమార్, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శి కృపాకర్, జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


## అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన MDR ఫౌండేషన్



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్చెరు పట్టణంలో సమాజ సేవ పట్ల నిత్యం తమదైన శైలిలో నిర్వహిస్తున్నటువంటి MDR ఫౌండేషన్ ఈరోజు ఇంకో అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. పటాన్చెరువు పట్టణంలో బస్టాండ్ ఆవరణలో బిక్షాటన చేస్తున్న వ్యక్తి అనారోగ్యంతో కిందపడి ఉండడాన్ని గమనించిన కొంతమంది పోలీసులకు సమాచారం అందించగా, అతని గురించి విచారించగా, అతనికి సంబంధించిన వివరాలు ఏమీ తెలియకపోవడంతో, MDR ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతక్రియలు నిర్వహించడం జరిగింది.

## బేగంపేట ప్రకాష్ నగర్‌లో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



కూకట్పల్లి, అక్టోబర్ 4(వాయిస్ టుడే) దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నగరంలో గురువారం అంగ రంగ వైభవంగా ప్రారంభమ య్యాయి. బేగంపేట డివిజన్ ప్రకాష్ నగర్ లో విశాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విశాల్ ఆధ్వర్యంలో అక్కడ ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు కళాకారుల నృత్యాలు చూపరులను విశేషంగా అలరించాయి. వారందరినీ రమేష్ అభినందిస్తూ మేమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వరరావు, రమేష్, టోచర్, నర్సింగ్ రావు, అరుణ్, పర్వేజ్, కృష్ణారావు రమాదేవి, రాధా, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## అధికారులతో డిప్యూటీ మేయర్ సమీక్ష సమావేశం

సికింద్రాబాద్, అక్టోబర్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి): బతుకమ్మ, దసరా నవరాత్రుల పండుగల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లపై హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టీ టీ యు సి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి లు తార్నాక లోని డిప్యూటీ మేయర్ క్యాంప కార్యాలయంలో డివిజన్‌లో నీ వివిధ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పండుగల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ నిర్వహణ, పారిశుద్ధ్యం, పందిరులు, నీటి సౌకర్యాలు, భద్రత చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులని ఆదేశించారు. భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైన చోట్ల పోలీస్ సిబ్బంది, వలంటీర్లను మోహరించనున్నట్లు తెలిపారు. బతుకమ్మ వేడుకలు జరిగే ప్రదేశాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, అన్ని ప్రాంతాల్లో పండుగ ఉత్సాహంగా జరగడానికి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు,

పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని, అత్యవసర పరిస్థితులకు స్పందించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లను అందుబాటులో ఉంచాలని, ఎలాంటి అపాయాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సుభాష్, శానిటేషన్ డీ ఈ వెంకటేష్, ఇంజీరింగ్ డిప్యూటీ ఇంజనీర్ సువర్ణ, ఏ ఈ వేణు, ఎంటమాలజీ ఏ ఈ రాజశేఖర్, ఎలక్ట్రికల్ ఏ ఈ శ్రీకాంత్, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి. ఏ.ఈ. నికిత, టి ఎస్ ఎస్ పి డి సి ఎల్ మధుసూదన్, ఏస్ ఎఫ్ ఏ లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో బతుకమ్మ పండుగ సంబరాలు



సికింద్రాబాద్ అక్టోబర్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ ఆధ్వర్యంలో మహిళా ప్రొఫెసర్లు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళా ఉపాధ్యాయురాల్లు, కళాశాల మహిళా సిబ్బంది తో కలసి సాంప్రదాయ వస్త్రాలతో చీర కట్టుకుని అందంగా తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి అందరు కలిసి ఆర్ట్స్ కళాశాలలో బతుకమ్మను పెట్టి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ కోలాటం ఆడుతూ బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాళ్ళు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అంటే అన్ని రకాల రంగులు పూలతో బతుకమ్మను పేర్చి పసుపుతో గౌరమ్మను చేసి దేవతగా పూజిస్తారని, ఈ పండుగను తొమ్మిది రోజులు మహిళలు ఆటపాటలతో జరుపుకుంటార ని తెలిపారు. ముఖ్యంగా బతుకమ్మ పాటలో కొత్తగా పెళ్లి అయిన ఆడపిల్లలు అత్తవారింటి నుండి పుట్టింటికి వచ్చిన వేల అత్తారింటి లో జరిగే మంచి చెడులని పాట రూపంలో తెలిపే వారని గుర్తుచేశారు. ప్రతి సంవత్సరం ఆర్ట్స్ కళాశాలలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. నివేదిత, డాక్టర్ సి.ఎస్ స్వాతి, డాక్టర్ డి. జయశ్రీ,,సరిత, అనిత,సునిత,పద్మ,సౌమ్య, అపర్ణ, రేణుక,అఖిల తదితరులు పాల్గొన్నారు.

# నాకేమైనా పర్వాలేదు, నా పిల్లలకు ఏం కానీయకండి

### అధికారులు నా పిల్లల కోసం అయినా నా గాయాన్ని మాన్పరూ..!




సికింద్రాబాద్, అక్టోబర్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రపంచంలోనే అత్యంత నొప్పి, బాధను భరించేది ఒక్క నేను మాత్రమే, నా ఒళ్లని చీరి అక్కడక్కడ గాయాలు చేసినా, గుణపాలతో గుచ్చిన, బాదినా, నాపై ఎంత బరువేసినా, ఆ బాధను భరిస్తూనే ఉన్నాను. అయినా పరవాలేదు నా పిల్లల అందరి కోసం నొప్పిని భరించాను, ప్రపంచంలో మనుగడ కొనసాగెంతవరకు భరిస్తూనే ఉంటాను. నాకేమైనా పర్వాలేదు కానీ నా పిల్లలకు మాత్రం ఏమీ కానీవ్వకండి వాళ్ళకి ఏమన్నా అయితే నా ప్రాణం విలవిల్లాడుతుంది. నేను భరించే బాధ కంటే నా పిల్లలకి తగిలే గాయాలతోనే నాకు ఎక్కువ బాధ కలుగుతుంది. మీ పిల్లలు ఎక్కడైనా పడిపోయి ఏమైనా జరిగితే మీకు ఎంత నొప్పి బాధ కలుగుతుందో ఆ నొప్పిని మీతో పాటు నేను అనుభవిస్తున్నాను, అలాంటి నొప్పి మిగతా పిల్లలు ఎవరికీ కలగకూడదనే బాధతో చెబుతున్న, అధికారులూ మీరు నా పెద్ద పిల్లలు బాధ్యతలు మీ పైనే ఉన్నాయి ఉంటాయి కాబట్టి మీకే చెబుతున్నా... నా గాయానికి బ్యాండేజ్ చేసి నా పిల్లలకు ఏమి కాకుండా చర్యలకు పూనుకొండి. మీ బాధ్యతల్ని మీరు ఎప్పుడు మరువవద్దు అని...ఇంతకీ నేనెవరో గుర్తుపట్టారా నేనే నండి దరిత్రి (భూమి) ని.

ఎందుకిలా చెప్తున్నాను అంటే నా మిత్రులు అనేకమంది అనేకసార్లు పత్రికల్లో కథనాలు రాసిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నట్టుగా కనబడుతుంది. నన్ను చీరి నా పొట్టలో గొట్టాలు పెట్టి కుట్లు వేసి గాలికి వదిలేసి దాదాపుగా పది నెలలు దాటి సంవత్సరం కావస్తుంది ఇంతవరకు బ్యాండేజ్ చేయలేదు.. మీ నిర్లక్ష్యం వల్ల అటు ఇటు వైపుగా వెళ్తున్న పిల్లలు పెద్దలు నాపై పడిపోయి గాయాలతో ఆసుపత్రి పాలవుతున్నారు. వారు వాడుతున్న పరికరాలు దెబ్బతిని మరమ్మతులకు గురవుతున్నాయి, నా చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు నా గుండా వెళ్తున్న వాహనదారులకి ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి అయినా మీరు నాపై దృష్టి పెట్టి నన్ను గమనించటం లేదు. నన్ను మర్చిపోయినట్టున్నారు అందుకనే గుర్తు చేస్తున్నాను కనీసం ఇప్పటికైనా నా గాయాన్ని మాన్పి నా పిల్లలకి ఏమి జరగకుండా చూస్తారని ఆశిస్తున్నా..


వాయిస్ టుడే

# అధ్వానంగా రవీంద్రనగర్ రోడ్డు

**ఇంతకీ నాకు ఎక్కడ గాయం చేశారో గుర్తుందా...**

### మర్చిపోయారా...... నేను గుర్తు చేస్తా...

తార్నాక రైల్వే డిగ్రీ కళాశాల నుండి సీతాఫల్మండి వెళ్లే దారి రవీంద్ర నగర్ రోడ్డు ను త్రొవ్వి పైప్ లైన్ వేసి మట్టి పూడ్చి దాదాపుగా సంవత్సర కావస్తుంది. పైప్లైన్ పనులు ముగించి మట్టి అయితే వేశారు రోడ్డు వేయించడం మర్చిపోయారు అధికారులు. ఈ కాలంలో అనేకమార్లు మట్టితో గుంతలు పూడ్చారు కానీ రోడ్డు మాత్రం వేయించలేదు. మ్యాన్ హెూల్ కవర్స్ అనేకమార్లు దిగబడిపోయాయి. మట్టి రోడ్డు అంతా వాహనాల రాకపోకలకు, దెబ్బతిని గుంతల మయంగా మారి రాళ్లు రప్పలు పైకి తేలి, నీళ్లు నిలిచి, రోడ్డు అధ్వానంగా తయారయింది. ఈ రోడ్డు కు అనుకుని చిన్నపిల్లల పాఠశాల శ్రీ చైతన్య పాఠశాల ఉంది చదువుకోడానికి వస్తున్న చిన్న పిల్లలు, పిల్లల్ని దింపడానికి వస్తున్న తల్లిదండ్రులు నానా అవస్థలు పడుతూ నరకం అనుభవిస్తున్నామని అంటున్నారు. అంతేకాకుండా చుట్టుపక్కల ఉన్న బస్తీలలో నుండి వాహనదారులు ప్రధాన రహదారికి వెళ్లాలంటే ఎక్కువగా ఈ రోడ్డు ను ఉపయోగిస్తుంటారు. అలా ఈ రోడ్డుని ఉపయోగిస్తున్న వాహనదారుల వెన్నెముక దెబ్బలు తింటూ ఆసుపత్రి పాలు అవుతున్నామంటున్నారు. దీనికి తోడుగా వాహనాలు కూడా మరమ్మతులకు లోనవుతున్నాయని వాపోతున్నారు.

# డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ ఆధ్వర్యంలో నూతన స్కూల్ బస్సు ప్రారంభోత్సవం

## కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి , అక్టోబర్ 4(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్, గోకుల్ ప్లాట్స్, వెంకటరమణ కాలనీలో గల డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ ఆధ్వర్యంలో దాతలు సహాయసహకారంతో, ప్రభుత్వం పాఠశాల పేద విద్యార్థులు కొరకు కొనుగోలు చేసిన నూతన స్కూల్ బస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హమీద్ పటేల్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ పేద పిల్లలు కోసం ఎంతో సేవా చేస్తూ ఉందని అన్నారు. డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ వ్యవస్థాపకరాలు సీహెచ్ అరుణ గత కొన్ని సంవత్సరాలనుండి పలు సేవా కార్యక్రమాలు చేస్తూ, సామాజిక స్పృహతో, బాధ్యతతో ఎనలేని కృషి చేస్తూ ఉన్నారని కొనియాడారు. డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ వ్యవస్థాపకరాలైన సీహెచ్ అరుణ నిర్మాణం దశలో ఉన్న భవనాలు దగ్గర ఉన్న చదువుకొని పేద పిల్లలు, పూరి గుడిసెలలో చదువుకోలేని పేద పిల్లలను గుర్చి తెలుసుకొని, వారి తల్లిదండ్రులను ఒప్పించి, ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, తన సొంత భవనంలో ఉదయం పూట వారికీ అల్పాహారం పెట్టించటం, మధ్యాహ్నం వారికీ భోజనం పెట్టించటం, సొంతంగా ట్రాన్స్ పోర్ట్ ఏర్పాటు చేసి పిల్లలను పాఠశాలలకు పంపించటం, తిరిగి వారికీ సాయంత్రం పూట తన సొంత భవనంలో ఆసక్తి ఉన్న చదువుకున్న, చదువుకుంటున్న గ్రాడ్యుయేట్స్ విద్యార్థులచే, సాఫ్ట్వేర్ ఎంప్లాయిస్ లను వాలంటీర్స్ గా తీసుకోని పేద విద్యార్థులకు ట్యూషన్ చెప్పించటం లాంటి మహోన్నత సేవా చేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. అరుణ వారి కుటుంబంలో ఉన్నత విద్యను అభ్యసించిన పెద్ద కొడుకు, కోడలు ఉన్నతమైన కార్పొరేట్ హాస్పిటల్ లో డాక్టర్స్ గా విధులు నిర్వహిస్తుండగా, రెండవ కొడుకు సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా మంచి ఉద్యోగం చేస్తూ ఉన్నారని, అటువంటి ఉన్నత చదువులు చదివిన కుటుంబం ఇలా సామాజిక సేవా కార్యక్రమాలు చెయ్యటం చాలా సంతోషించదగిన విషయమని అన్నారు. నేడు ఉన్న ప్రయివేట్ స్కూళ్ల విద్యార్థులకు సమానంగా, ధీటుగా పేద విద్యార్థులను తీర్చిదిద్దటం చాలా గొప్ప విషయమని హమీద్ పటేల్ అన్నారు. ఈ సందర్భంగా డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీకు చెందిన పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా ముమ్మలనేని రాజశేఖర్, మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, దేవేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్, లయన్స్ క్లబ్ సురేష్, లయన్స్ దేవేందర్ రెడ్డి, ఉదయ్, డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ సభ్యులు, గోకుల్ ప్లాట్స్ కాలనీవాసులు పాల్గొన్నారు.



## యువత స్వయం ఉపాధి ద్వారా ఆదాయం మార్గాల వైపు పనిచేయడం హర్షం వ్యక్తం చేసిన నీలం మధు ముదిరాజ్

వాయిస్ టుడే (గుమ్మడిదల మండల ప్రతినిధి సంగారెడ్డి జిల్లా) : గుమ్మడిదల మండలం దోమడుగులో ఎన్.ఎం.ఆర్ యువసేన సభ్యులు భరత్ శెట్టి శ్రీ రాఘవేంద్ర భవన్ మరియూ హోటల్ నాగరాజు నూతన రియల్ ఎస్టేట్ ఆఫీస్ ను నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలం మధుముదిరాజ్ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి ద్వారా ఆదాయపు మార్గాలు ఎంచుకోవడంతో తమ కాళ్లా మీద తామే నిలబడడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించటానికి అవకాశం ఉంటుందన్నారు. భరత్ శెట్టి మరియు నాగరాజు ఈ వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుమల వాసు, నర్సింలు గారెల మల్లేష్ తుడుం శ్రీనివాస్ రవిచారి నర్సింలు వెంకటేష్ బిక్షపతి రెడ్డి వీరేష్ అశోక్ హుస్సేన్ మోసిన్ సురేష్ శేఖర్ కాంగ్రెస్ కుటుంబ సభ్యులు ఎన్ ఎంఆర్ యువసేన సభ్యులు నీలం మధు ముదిరాజ్ అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## గ్యాంగ్ రేప్‌కు పాల్పడ్డ ముగ్గురు యువకుల అరెస్ట్

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 04: నగరంలోని ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వరంగల్ బస్టాండ్ సమీపంలో గల క్రిస్టల్ ఓయో హోటల్ గదిలో ఒక అమ్మాయిని గత నెల సెప్టెంబర్ 15వ తేదీన బలవంతంగా మానభంగం చేసిన ముగ్గురు యువకులని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ తెలిపారు. శుక్రవారం నాడు మట్టేవాడ ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలు తెలియజేస్తూ భూపాలపల్లి పట్టణం హనుమాన్ నగర్ కు చెందిన తాటి శివరాజ్ కుమార్ లక్నేపల్లి బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఇతనికి అదే కాలేజీలో ఫైనల్ ఇయర్ చదువుతున్న వివేక్ మరియు గోదావరిఖనికి చెందిన మణిదీప్ లు స్నేహితులు. భూపాలపల్లికి చెందిన మరో స్నేహితుడు పుట్ట శరత్ ద్వారా నగరంలోని ఓ కళాశాలలో చదివే అమ్మాయితో శివరాజ్ కుమార్ కు పరిచయం ఏర్పడింది. అప్పటినుండి తరచుగా ఆ అమ్మాయితో ఫోన్లో మాట్లాడుతున్న క్రమంలో,ఒకరోజు అమ్మాయిని ప్రేమిస్తున్నానని తెలుపగా, అమ్మాయి అతని ప్రేమను నిరాకరించింది. ఇద్దరము మంచి స్నేహితులుగా ఉందామని తెలిపింది. అందుకు అంగీకారం తెలిపిన శివరాజ్ కుమార్ ప్రేమను నిరాకరించినందుకు మనసులో ఆమెపై కోపం పెంచుకున్నాడు. ఎలాగైనా ఆమెను లోబర్చుకోవాలని అనుకుని తన స్నేహితులైన మణిద్వీప్ మరియు వివేక్ లకు తన ఆలోచనను తెలిపాడు. అందుకు సహకరిస్తామన్న ఇద్దరు మిత్రులు తమకు కూడా అమ్మాయిని అనుభవించే అవకాశం ఇవ్వాలని తెలిపారు. అందుకు శివరాజ్ కుమార్ సరేనని ఒప్పుకున్నాడు. గత నెల 15, న శివరాజ్ కుమార్ అమ్మాయిని లంచ్ కి వెళ్దామని ఫోన్ చేసి రమ్మని పిలిచాడు. తన కారులో బలవంతంగా ఎక్కించుకొని వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్లో ఒక వైన్ షాప్ లో మూడు బీర్లు కొనుగోలు చేసి వరంగల్ బస్టాండ్ సమీపంలోని క్రిస్టల్ ఓయో హోటల్ రూమ్ కి తీసుకెళ్లాడు. అక్కడ ఆ అమ్మాయిపై ముగ్గురు బలవంతంగా మానభంగం చేశారు. అమ్మాయి గట్టిగా కేకలు వేయడంతో హోటల్ నిర్వాహకులు వారిని బయటికి పంపించి వేశారు. జరిగిన సంఘటనను ఆ అమ్మాయి తన తల్లికి తెలియజేసింది. అనంతరం బాధితురాలు స్థానిక ఇంతే జార్ గంజ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టిన పోలీసులు నిందితులు బిట్స్ కళాశాల వద్ద ఉన్నారన్న సమాచారం మేరకు గురువారం నాడు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుండి మూడు సెల్ ఫోన్లు, ఒక కారు స్వాధీనం చేసుకున్నట్లు ఎసిపి నంది రామ్ నాయక్ తెలిపారు. ఈ సమావేశంలో ఇంతేజార్ గంజ్ సీఐ మచ్చ శివకుమార్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించే విధంగా ప్రభుత్వం డిజిటల్ కార్డు సర్వే

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జండగే



భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి):- అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించే విధంగా ప్రభుత్వం జారీ చేయ నున్న డిజిటల్ కార్డు సర్వే పూర్తిస్థాయిలో పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జండగే అన్నారు.

శుక్రవారం రోజున యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో గల పైలెట్ వార్డు అయిన 8 వ వార్డు ను కలెక్టర్ పరిశీలించారు. సర్వే తీరు ను పరిశీలించి అధికారులకు తగిన సలహాలు,సూచనలు తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ కుటుంబం లో ఉన్న వ్యక్తుల పేర్లు, జండర్, పుట్టిన తేది, వయస్సు, కుటుంబము తో వున్నా సంబంధం, ఆధార్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలన్నీ పక్కాగా ఏ ఒక్కటి మిస్ కాకుండా నమోదు చేయాలన్నారు. సర్వే చేయడానికి ప్రత్యేకంగా నియమించిన బృందాలు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించాలన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా సర్వే చేయాలని బృంద సభ్యులను ఆదేశించారు. మున్సిపాలిటీలో ఎనిమిదవ వార్డులో రెండు టీం లు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పైలెట్ వార్డు లో 210 కుటుంబాలు ఉన్నాయని, అందులో 65 కుటుంబాలను సర్వే పూర్తి చేసినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి, తహసీల్దార్ దేశ్య నాయక్, టీం సభ్యులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ ఎంపిక 2024 కోసం అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియ పక్కగా జరగాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జండగే

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉపాధ్యాయ ఎంపిక 2024 కోసం అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియ పక్కగా జరగాలని, వేగవంతం గా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జండగే తెలిపారు. శుక్రవారం రోజున భువనగిరి పట్టణంలోని వెన్నెల కళాశాల లో ఏర్పాటు చేసిన డియస్సీ -2024 లో అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన జరుగుతున్న తీరు ను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ ఉపాధ్యాయ నియామక ప్రక్రియ కి సంబందించి అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన పకడ్బందీగా చేపట్టాలన్నారు. మొత్తం 629 మంది అభ్యర్థులకు గాను ఈ రోజు శుక్రవారం వరకు 473 మంది అభ్యర్థుల ధ్రువ పత్రాల పరిశీలన పూర్తి చేయడం జరిగింది.ఇంకా ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు రాకుండా ఉన్న అభ్యర్థులు రేపు ఒక్క రోజు సమయం ఉన్నందున ఎంపికైన అభ్యర్థులు ఈ అవకాశం ఉపయోగించుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## హైదర్ నగర్ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులను ప్రారంభించిన పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, అక్టోబర్ 4(వాయిస్ టుడే) హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ హిల్స్ మరియు రాంనరేశ్ నగర్ కాలనీలలో రూ. 75 లక్షల 50 వేల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ అభివృద్ధి కి బాటలు వేస్తూ శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని చైర్మన్ గాంధీ అన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పీఏసీచైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ శుక్రవారం సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాల సంతోషకరం అని అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని ,సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని, అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని చైర్మన్ గాంధీ తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని పీఏసీ చైర్మన్ గాంధీ తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, హైదర్ నగర్ డివిజన్ మరియు శేరిలింగంపల్లినియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పీఏసీ చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.

## పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ ఎన్నికల్లో గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

### చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



కూకట్‌పల్లి, అక్టోబర్ 4(వాయిస్ టుడే) కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలిపిస్తే బస్తీని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. త్వరలో జరగబోయే వెల్ఫేర్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం శ్రీ వీరాంజనేయ శివాలయం కమిటీ హాల్ లో అడక్ కమిటీ సబ్యులకు తన నామినేషన్ పత్రాలుతో పాటుగా రూ. 15వేలు చెల్లించి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థిగా గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఇంటి ఓనర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీధర్ రెడ్డికి తమ మద్దతుని తెలిపారు. అదే విధంగా అన్ని పార్టీల నేతలు కూటమి అభ్యర్థిగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. మార్పు కోసం బస్తీ ప్రజలు ఎదురు చూస్తున్నారని ఈసారి శ్రీధర్ రెడ్డికి తమ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని తీర్మానం చేశారు.ఇంటి యజమానులు సైతం శ్రీధర్ రెడ్డి గెలుపును తమ వంతుగా కీలకంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా హాజరైన బస్తివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశిరెడ్డి హన్మంత రెడ్డి, చర్ల రామ కృష్ణారెడ్డి, ఏసిరెడ్డి భూపాల్ రెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, గంగుల రాజి రెడ్డి, మాయ రాజయ్య, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, పర్వతాలు యాదవ్, చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి, వావిళ్ళ బుగ్గయ్యా, తడికల రాజి రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, రమేష్ యాదవ్, మురళీ, సంపత్ రెడ్డి, వెంకటేష్ మేస్త్రి, ఇంద్ర సేనా రెడ్డి, డాకురీ అక్కిరెడ్డి, మల్లేష్ యాదవ్, ఎడ్ల శ్యాం సుందర్ రెడ్డి, దొడ్ల సాయి రెడ్డి, వీరన్న, రాజనరసింహ రెడ్డి, వెంకట్ రెడ్డి, లక్ష్మమ్మ యాదవ్, టీ వీ పద్మ,విజయ శ్రీ,, కరుణ శ్రీ రెడ్డి, పద్మ,వెంకట లక్ష్మీ రెడ్డి, లావణ్య, లలిత, కర్ల తిరుపతి రెడ్డి, జగదీష్, శరత్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, శ్రీ కాంత్, సంతోష్ గుప్త, లక్ష్మణ్ మేస్త్రీ, మహేందర్ రెడ్డి, సాయిబాబా, వేంకటేశ్వర రెడ్డి, ఉపేందర్ రెడ్డి, బాలశౌరి, సురేందర్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, స్వామి, నాగరాజు, ప్రతాప్ రెడ్డి, రాములు, శ్రీనివాస్ రెడ్డి, సోమిరెడ్డి, మల్లికార్జున్, శ్రీనివాస్, నారాయణ రెడ్డి, రంగారెడ్డి, శ్రీనివాస్ చారీ, శేఖర్ రెడ్డి, రఘు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతికి కృషి చేయాలి

### రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు ఘన సన్మానం

### రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు గుండాడి వెంకటరెడ్డి



వాయిస్ టుడే ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 04: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గుండాడి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లను శుక్రవారం ఘనంగా సన్మానించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, డైరెక్టర్లు ముత్యాల సత్యం రెడ్డి, కొంగరి కృష్ణారెడ్డి, జంగా శ్రీకాంత్ రెడ్డి, మర్రి నారాయణరెడ్డి, పొన్నాల తిరుపతిరెడ్డి, గుల్లపల్లి లక్ష్మారెడ్డి లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లు రైతుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేయాలని రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గుండాడి వెంకటరెడ్డి అన్నారు. రైతుల యొక్క బాగోగులు తెలిసిన డైరెక్టర్లు సకాలంలో రైతులకు ఎరువులను అందించడంలో రైతులకు కావలసిన పనిముట్లను అందించడంలో శ్రద్ధ వహించి రైతుల అభ్యున్నతికి కృషి చేయాలని నూతన డైరెక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు తిరుపతిరెడ్డి, ప్రవీణ్ రెడ్డి, జంగా బాల్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, మోతి లక్ష్మారెడ్డి, చందుపట్ల రామ్ రెడ్డి, చందర్ రామ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, పొన్నాల బాల్ రెడ్డి, సత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఫ్యామిలీ డీటెయిల్స్ సర్వే వివరాలు పకడ్బందీగా సేకరించాలి

**జిల్లా ప్రత్యేక అధికారి, వైద్య కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆర్వీ కర్ణన్**

**సిరిసిల్ల ఐదో వార్డులో ఫ్యామిలీ డిజిటల్ సర్వే పరిశీలన**

**ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి**

**సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సివిల్ హాస్పిటల్స్ సందర్శన**

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 04: ఫ్యామిలీ డీటెయిల్స్ సర్వే వివరాలు పకడ్బందీగా సేకరించాలని జిల్లా ప్రత్యేక అధికారి, వైద్య కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం మున్సిపల్ ఐదో వార్డులో కొనసాగుతున్న ఫ్యామిలీ డిజిటల్ సర్వేను జిల్లా ప్రత్యేక అధికారి, వైద్య కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆర్వీ కర్ణన్ శనివారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేలో భాగంగా అధికారులు, సిబ్బంది సేకరిస్తున్న వివరాలు, పత్రాలు పరిశీలించి, పలువురు స్థానికులతో మాట్లాడారు. అధికారులు, సిబ్బంది ప్రతి కుటుంబం వివరాలు తీసుకోవాలని, జనన, మరణ వివరాలు అప్డేట్ చేయాలని సూచించారు. ఫోటోలు తీసుకోవాలని ఆదేశించారు.

**వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి**

ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి, వైద్య కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆర్వీ కర్ణన్ పేర్కొన్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన దవఖానను వైద్య కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆర్వీ కర్ణన్ శుక్రవారం పరిశీలించేందుకు రాగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పుష్పగుచ్ఛం అందించి, స్వాగతం పలికారు. అనంతరం ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్ ను పరిశీలించి, రోజూ ఎంత మంది వస్తున్నారో ఆరా తీశారు. వివరాలు ఆన్లైన్ లో నమోదు చేస్తుండగా పరిశీలించారు. ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్, ప్రసూతి విభాగం, బ్లడ్ బ్యాంక్, మేల్ వార్డ్, ఫిమేల్ వార్డ్, డయాలసిస్ వార్డ్ లను పరిశీలించి, రోజు ఎంత మందికి సేవలు అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ సిరిసిల్ల ఆర్డీవో రమేష్, ఎస్ డి సి రాధాభాయ్, జీజీహెచ్ సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ సూపరింటెండెంట్ సంతోష్, డీ ఎంహెచ్ఓ వసంత రావు, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వమా మవైపు ఓ సారి చూడవా.....

**గోస పడుతున్న గురుకుల 1:2 అభ్యర్థులు.......**

**సీఎం గారి చొరవ కోసం వేలాది మంది నిరీక్షణ.....**

దంతాలపల్లి అక్టోబర్4(వాయిస్ టుడే):-దంతాలపల్లి మండల కేంద్రంలో గురుకుల1:2 అభ్యర్థులు శుక్రవారం నాడు ఏర్పాటు చేసుకున్న సమావేశంలో వారి వేదనను వ్యక్తం చేశారు. ముందుగా వారు మాట్లాడుతూ మరిపెడ మండల కేంద్రంలో స్థానిక డోర్నకల్ ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ డాక్టర్ రామ చంద్రునాయక్ కు వినతి పత్రం అందజేశామని, అధికారుల తప్పిదం తో తమకు అన్యాయం జరుగుతుందనీ, కోర్టు ఉత్తర్వులు పాటిస్తూ...డౌన్ మెరిట్ అపరేట్ చేసి మాకు న్యాయం చేసి ఉద్యోగాలు ఇప్పించేలా చొరవ తీసుకోవాలని కోరామన్నారు. తదనంతరం వారి బాధను వ్యక్తం చేస్తూ గత ఫిబ్రవరిలో ఎం.పి. ఎన్నికల కోడ్ వస్తుంది అనే తొందరలో, వెంటనే గురుకుల ఉపాధ్యాయ అభ్యర్థులకు పోస్టింగులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం, అధికారుల తొందరపాటు చర్యల వల్ల ఈరోజు 3,000 మంది 1:2 లిస్ట్ లో ఉన్న అభ్యర్థులు ఉద్యోగాలు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

అసలు తప్పు ఎక్కడ జరిగిందంటే డిఎల్,జెఎల్, ఫిజిటి వేరు వేరు పరీక్షలకు ఓకే కామన్ పేపర్లతో పరీక్ష పెట్టడం వల్ల గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్కొకరికీ రెండు, మూడు జాబ్స్ వచ్చాయి. అలాంటప్పుడు డెస్క్ ఎండింగ్ ఆర్డర్ లో నింపితే నోటిఫికేషన్ లోని అన్ని పోస్ట్ లు నింపవచ్చు. కానీ అలా చేయకుండా ప్రభుత్వం మరియు అధికారులు చేసిన మిస్టేక్ వల్ల 3000 మందికి ఉద్యోగాలు రాకుండా పోతూ 3000 పోస్టుల దాకా బ్యాక్లాగ్ ఖాళీలు గా మిగులుతాయని ఆందోళన చెందుతున్నారు. తాము కోర్టు చుట్టూ, అధికారుల చుట్టూ, ప్రజా ప్రతినిధుల చుట్టూ తమకు న్యాయం చేయాలని కాళ్ల చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. గడిచిన 8 నెలలుగా తాము రాష్ట్రంలో కలవని మంత్రి, తిరుగని ఆఫీసు లేదని వాపోయారు. చేద్దాం, చూద్దాం అనుడే తప్ప, ఫైల్ కదలడం లేదని ఆవేదన చెందుతున్నారు. అధికారుల తప్పిదంతో చేతి దాకా వచ్చిన ఉద్యోగాన్ని కూడా పొందలేక పోతున్నామని, ఏజ్ బార్ అవుతూ ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని వారు గోడు వెళ్లగక్కుతున్నారు.

**సిఎం గారు.. కాస్త దయ చూపండి:**

ఎప్పుడో 2008లో డిఎస్సి పరీక్ష రాసి, నష్టపోయిన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చి దాతృత్వాన్ని చాటుకుంటున్న ఈ ప్రభుత్వం, తాము చేపట్టిన మొదటి నియామకంలోనే అన్యాయం జరుగుతుంటే పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని, తమకు సీఎం గారే న్యాయం చేయాలని కోరుతున్నారు. ఇప్పటికే దాదాపు పది కేసుల్లో హైకోర్టు తమకు అనుకూలంగా నెస్ట్ మెరిట్ అభ్యర్థులకు ఉద్యోగం ఇచ్చేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినా ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాకపోవడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం మా ఆవేదనను అర్థం చేసుకుని అనుకూలమైన నిర్ణయం తీసుకోవాలని కోరుచున్నామన్నారు.

# 500 రూపాయల బోనస్‌తో సన్న రకం ధాన్యం కొనుగోలు: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా తో 258 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**

**కోనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన**

**టోకేన్ పద్ధతి ప్రకారం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకుని రావాలి**

**ధాన్యం రవాణా కు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి**

**సన్న రకాల ధాన్యాన్ని ప్రత్యేకంగా కేటాయించిన రైస్ మిల్లులకు తరలింపు**

**ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**




వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 04: ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024 ధాన్యం కొనుగోలులో సన్న రకం క్వింటాల్ ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024 ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో సన్న రకం, దొడ్డు రకాలు వేర్వేరుగా సేకరించేందుకు తీసుకుంటున్న చర్యలు, గన్ని సంచుల లభ్యత , వరి సాగు విస్తీర్ణం, రైతుల సంఖ్య, పంట దిగుబడి, వాటిని ఏ రైస్ మిల్లులకు పంపుతారు మొదలగు వివరాలను కొనుగోలు కేంద్రాల వారిగా కలెక్టర్ తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, జిల్లాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందనే అంచనా తో, వీటి కొనుగోలుకు 258 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. సన్న రకం ధాన్యాలు మన జిల్లాలో 24 వేల 600 క్వింటాళ్ల వరకు కొనుగోలు కేంద్రాలకు వస్తాయని అంచనాలు రూపొందించామని, ఏ గ్రామాలలో సన్న రకం దాన్యం సాగు చేశారో,అక్కడి కొనుగోలు కేంద్రాలలో సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రత్యేక కౌంటర్లు, కాంటాలు ఏర్పాటు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక నెంబర్ కేటాయించాలని, సన్న రకం దాన్యం బ్యాగుల పై ఆ నెంబర్ వేయాలని కలెక్టర్ తెలిపారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ మాసం ఎంత ధాన్యం దిగుబడి కొనుగోలు కేంద్రాలకు వస్తుందో మండలాల వారిగా ముందస్తుగానే ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత సీజన్ లో గ్రేడ్ ఏ రకం ధాన్యానికి 2320 , సాధారణ రకం ధాన్యానికి 2300 మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.

జిల్లాలో అందుబాటులో ఉన్న ఎలక్ట్రానిక్ వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు ,ప్యాడి క్లీనర్లు , టార్పాలిన్ లు కొనుగోలు కేంద్రాలకు ఎన్ని అందిస్తున్నారు పూర్తి వివరాలు నివేదిక అందజేయాలని కలెక్టర్ పౌరసరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రాల వద్ద సజావుగా కొనుగోలు జరిగేలా కనీసం 5 సిబ్బంది ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలుకు మొత్తం 75 లక్షల గన్ని సంచులు అవసరం ఉన్నాయని, ప్రస్తుతం మన దగ్గర 25 లక్షల 5 వేల గన్ని సంచులు అందుబాటులో ఉన్నాయని, మిల్లర్ల వద్ద నుంచి మరో 18 లక్షల గన్ని సంచులను సేకరించాలని, మిగిలిన సంచులను తొరగా సేకరించాలని కలెక్టర్ తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేయింగ్ యంత్రాలను పరీక్షించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వత్తులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు దగ్గరే ధాన్యం నాణ్యతను కట్టుదిట్టంగా పరిశీలించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం సన్న రకాల ధాన్యాలను ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి వ్యవసాయ విస్తరణ అధికారితో సమన్వయం చేసుకుంటూ గుర్తించాలని, వీటిని కోనుగోలు చేసిన తర్వాత ప్రత్యేకంగా కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేందుకు వీలుగా అవసరమైన మేర వాహనాలు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలు కు సంబంధించిన నివేదిక సమర్పించాలని, దాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి అవసరమైన శిక్షణ అందజేయాలని కలెక్టర్ సూచించారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. రోడ్ల మీద ధాన్యం ఆరబెట్టి , రోడ్డు ప్రమాదాల కు దారి తీయకుండా చూడాలన్నారు.రైతులకు టోకెన్ పద్ధతి లో మాత్రమే ధాన్యం సెంటర్ కు తీసుకొని వచ్చి, కొనుగోలు చేసే విధంగా చూడాలని అన్నారు. ధాన్యం రవాణా కు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్ , పిడి డిఆర్డిఏ శేషాద్రి, అగ్రికల్చర్ ఆఫీసర్ అబ్జల్ బేగం, సివిల్ సప్లై అధికారి వసంత లక్ష్మి, డి.ఎం. మార్కెటింగ్ ప్రకాష్,డిఎం సివిల్ సప్లై రజిత, డి.సి. ఓ. రామకృష్ణ లీగల్ మెట్రాలజీ, డి.పి.ఎం. లు, ఏ . పి.ఎం.లు, సి.సి.లు, ప్యాక్స్ సెంటర్ ప్రతినిధులు, రైస్ మిల్లులు ప్రసిడెంట్లు, అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్సి అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన పారదర్శకంగా జరగాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 04: డిఎస్సి 2024 ఉత్తీర్ణత పొంది 1:3 నిష్పత్తి ప్రకారం ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా సజావుగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక డైట్ కళాశాలలో కొనసాగుతున్న ఉపాధ్యాయ అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా ప్రతిరోజు ఎంతమంది అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలిస్తున్నారని, ఏ ఏ అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారని, ఒక్కొక్కరికి ఎంత సమయం పడుతున్నదని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఫోన్ ద్వారా సమాచారం అందించి ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని డీఈఓ ను ఆదేశించారు. ఈ పరిశీలన ప్రక్రియ అక్టోబర్ 5వ తేదీ లోపు పూర్తి కావాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 301 పోస్టులకు గాను 903 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లు లను 15 బృందాల ద్వారా ధ్రువపత్రాల పరిశీలన నిర్వహిస్తున్నామని, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరిశీలిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ వెంట డిఈఓ జ్ఞానేశ్వర్, డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సెక్రటరీ కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం

**వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్**

**ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధిక ప్రసవాలు జరిగేలా కార్యాచరణ**

**ఆసుపత్రుల వద్ద మందుల కొరత రాకుండా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి**

**సిరిసిల్ల వైద్య ఆరోగ్య శాఖ పై రివ్యూ నిర్వహించిన ఆరోగ్యశాఖ సంచాలకులు**

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 04: సిరిసిల్ల జిల్లా పరిధిలోని ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్యం అందేలా పటిష్ట కార్యాచరణను అమలు చేయాలని ఆరోగ్యశాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్ అన్నారు. శుక్రవారం ఆరోగ్యశాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్ రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, అదనపు కలెక్టర్లతో కలిసి సిరిసిల్ల వైద్య ఆరోగ్య శాఖ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య, సీజనల్ వ్యాధులు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, వైద్య కళాశాల, తెలంగాణ డయాగ్నస్టిక్ సేవలు , ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల లభ్యత తదితర వివరాలను సంచాలకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధికంగా ప్రసవాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అత్యవసరమైన పక్షంలోనే సి సెక్షన్ ఆపరేషన్లు నిర్వహించాలని అన్నారు.



సి సెక్షన్ ఆపరేషన్లను నియంత్రించడంలో గతంతో పోలిస్తే ఇప్పుడు సిరిసిల్ల జిల్లా మంచి పురోగతి సాధించిందని, ఇదే విధానంతో ముందుకు పోవాలని అన్నారు. అధికంగా సి సెక్షన్ ఆపరేషన్లు ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేసి ఆడిట్ నిర్వహించాలని సంచాలకులు అధికారులను ఆదేశించారు.

జిల్లాలో నూతన ఆసుపత్రుల ఏర్పాటుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మాత్రమే జరగాలని అన్నారు. పి.సి.ఎన్.బీ యాక్ట్ అమలు జిల్లాలో కట్టుదిట్టంగా నిర్వహించాలని, నూతన స్కానింగ్ సెంటర్లు, పరీక్ష కేంద్రాల ఏర్పాటుకు కమిషనర్ అనుమతి తప్పనిసరని అన్నారు. జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల పనితీరు నిరంతరం పర్యవేక్షించాలని, ఆడపిల్లలు భ్రూణ హత్యలు జర్గకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పి.సి.ఎన్.బి యాక్ట్ అమ్మలకు సంబంధించి ఎప్పటికప్పుడు జిల్లా అడ్వైజర్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద మందుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి వ్యాధికి సంబంధించి అవసరమైన మందులు పూర్తి స్థాయిలో ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్నాయని , జిల్లాలకు కేటాయించే డ్రగ్స్ అవసరమైన ఆసుపత్రుల వద్ద అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద అందుబాటులో ఉన్న డ్రగ్స్ వివరాలపై వైద్యులు అవగాహన కలిగి ఉండాలని, అందుబాటులో ఉన్న డ్రగ్స్ ను మాత్రమే రోగులకు ప్రిస్క్రైబ్ చేయాలని, రోగులు అనవసరంగా బయట ప్రైవేటుగా మందులు కొనాల్సిన అవసరం రావద్దని సంచాలకులు తెలిపారు. డ్రగ్స్ స్టాక్ వివరాలు కట్టుదిట్టంగా నిర్వహించాలని సంచాలకులు అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ డయాగ్నస్టిక్స్ సేవల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి శాంపిల్స్ సేకరించి డయాగ్నస్టిక్ సెంటర్ ద్వారా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రేడియాలజీ విభాగానికి సంబంధించి కూడా పరీక్షల నివేదికలు ఎప్పటికప్పుడు అందజేయాలని అన్నారు. ప్రతి ల్యాబ్ టెక్నీషియన్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటూ అవసరమైన సేవలు సమర్థవంతంగా అందించేలా చూడాలని అన్నారు.

సిరిసిల్ల జిల్లాలోని వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మంజూరైన స్టాఫ్, ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్టాఫ్ , ఖాళీలు మొదల వివరాలను తెలుసుకున్నారు. వైద్య కళాశాల, అనుబంధ ఆసుపత్రి నిర్మాణ పనులు 2 సంవత్సరాల కాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకున్న చర్యలను సంచాలకులు పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ఔట్ పేషెంట్ లను నిశ్చితంగా పరిశీలించి వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు తగ్గుముఖం పట్టడం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన సంచాలకులు, అప్రమత్తత కొనసాగించాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వసంత రావు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, మెడికల్ సూపరింటెండెంట్లు లక్ష్మీనారాయణ, పెంచలయ్య, డిప్యూటీ సూపరింటెండెంట్ సంతోష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**మత్స్యకారులకు ప్రమాదబీమా కింద 5లక్షలు**

**చెరువులు, కుంటలను కాపాడేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది**

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: రాష్ట్రంలోని మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి వంద శాతం సబ్సిడీపై వచ్చిన చేపపిల్లలను అధికారులు మరియు మత్స్యకారుల సమక్షంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వడ్డేపల్లి చెరువులో శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో 700 పైగా చెరువులు ఉండేవని, ఈసారి 811 చెరువులలో ప్రభుత్వం వంద శాతం రాయితీపై చేపపిల్లలను విడుదల చేస్తుందన్నారు. వడ్డేపల్లి సహా హనుమకొండ లోని నాలుగు చెరువులలో నాలుగున్నర లక్షల చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మొదటి విడతగా 50% చేప పిల్లలు ప్రభుత్వం నుండి రాయితీగా వచ్చాయని, మిగతా 50 శాతం అక్టోబర్ నెలలోనే పూర్తిస్థాయిలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం పూర్తి చేస్తుందన్నారు.

మత్స్యకారులకు ప్రమాదబీమా కింద ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం వర్తింపజేస్తుందని.. చెరువులు, కుంటలను కాపాడుకోవాల్సిన అవసరం మనకు ఎంతైనా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. చాలావరకు చెరువులు కబ్జాకు గురైన విషయం అందరికీ తెలుసునని పేర్కొన్నారు. ప్రజలు సహకరిస్తేనే చెరువులు, కుంటలు కబ్జా కాకుండా కాపాడుకోగలుగుతామని ఎమ్మెల్యే నాయిని అన్నారు. ప్రజలు సహకరిస్తే భవిష్యత్ తరాలకు చెరువులు అందించిన వారమవుతామన్నారు. మత్స్యకార సంఘాలు కూడా చెరువులు, కుంటలు కబ్జా కాకుండా చూడాలన్నారు. చెరువులు, కుంటలు కబ్జా కాకుండా ప్రతి ఒక్క పౌరునిపై బాధ్యత ఉందని.. రాష్ట్ర ప్రభుత్వం చెరువులు, కుంటలను కాపాడేందుకు కృతనిశ్చయంతో ఉందన్నారు. కాకతీయుల కాలం నుండి వరంగల్ లో గొలుసు కట్టు చెరువులకు ప్రత్యేక స్థానం ఉందని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అదనపు సంచాలకులు శంకర్ రాథోడ్, జిల్లా మత్స్య సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ మల్లేశం, జిల్లా మత్స్య అధికారి నాగమణి, మత్స్య సహకార సంఘం ప్రతినిధులు, స్థానిక మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.





## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయండి

**రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ శాఖల అధికారులతో 23 బృందాలు**

**ప్రతీ బృందం రోజుకు 20దరఖాస్తులు పరిశీలించాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

వాయిస్ టుడే, హనుమకొండ డిల్లా: ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ కోసం ఏర్పాటు చేసిన అధికారుల బృందాలు వాటిని క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి ఆ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియ పురోగతి, వాటికి సంబంధించిన అంశాలపై సమీక్షా సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ ధ్రువీకరణ కోసం ఏర్పాటు చేసిన ప్రతి బృందం రోజుకు ఇరవై దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటికి సంబంధించిన వివరాలతో కూడిన నివేదికను అదే రోజు అందజేయాలన్నారు. ధ్రువీకరణ కోసం ఏర్పాటు చేసిన అధికారుల బృందాలలో కొందరు ఇటీవల బదిలీ కాగా దీనిపై కలెక్టర్ స్పందిస్తూ బదిలీ అయిన వారి స్థానంలో కొత్తగా వచ్చిన వారికి తగిన తర్ఫీదు ఇచ్చి క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన కోసం రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ శాఖల అధికారులతో 23 బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, జిల్లా ఎల్ఆర్ఎస్ నోడల్ అధికారి శంకర్ కుమార్, కుడా పీవో అజిత్ రెడ్డి, పరకాల మున్సిపల్ కమిషనర్ నరసింహ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిటీ ప్లానర్ రవీంద్ర రడెకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇచ్చిన వాగ్దానం నేరవేర్చిన పోలీస్ కమిషనర్

**35మంది ఆటో డ్రైవర్లకు సీపీ లర్నింగ్ లైసెన్స్‌ల అందజేత**

**వాహనదారులను ఇబ్బంది పెట్టడం ట్రాఫిక్ పోలీసుల అభిమతం కాదు**



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: వరంగల్ ట్రైసిటి పరిధిలోని ఆటో డ్రైవర్లతో ట్రాఫిక్ పోలీసులు అధ్వర్యంలో కొద్ది రోజుల క్రితం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో లైసెన్స్ లేని ఆటో డ్రైవర్లకు లైసెన్స్ ఇప్పించాల్సిందిగా ఆటో డ్రైవర్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా దృష్టికి తీసుకురాగా డ్రైవింగ్ లైసెన్సు లేకుండా సుదీర్ఘకాలంగా ఆటో నడుపుతున్న ఆటో డ్రైవర్లకు లైసెన్సులు అందించడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ ఆటో డ్రైవర్లకు హామీ ఇవ్వడం జరిగింది. 'మాట తప్పను.. మడిమ తిప్పను' అన్నరీతిలో వరంగల్ పోలీస్ కమీషనర్ కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చాలా కాలంగా డ్రైవింగ్ లైసెన్స్ లేని 35మంది ఆటో డ్రైవర్లకు ఆయన చేతుల మీదుగా కమీషనరేట్ కార్యాలయంలో శుక్రవారం లర్నింగ్ లైసెన్స్‌లను అందజేసారు. ఈ లైసెన్స్‌ల పంపిణీకి సంబంధించి వరంగల్ పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు రవాణాశాఖ అధికారులు, ఆటో డ్రైవర్లను సమన్వయం చేసుకుంటూ లైసెన్స్‌కు కావల్సిన దస్త్రాలను సమకూర్చి ఆటో డ్రైవర్లకు లైసెన్సులు మంజూరు చేయడంలో కృషి చేసిన ట్రాఫిక్ ఏసిపి సత్యనారయణ, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్ నాగబాబు, ఎస్.ఐ ఉమాకాంత్‌తో పాటు సిబ్బందిని పోలీస్ కమీషనర్ అభినందించారు. అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లాతుడూ కేవలం చలానాలతో వాహనదారులను ఇబ్బంది పెట్టడం ట్రాఫిక్ పోలీసులు అభిమతం కాదని.. వాహనదారులతో పాటు ఆటోల్లో ప్రయాణించే ప్రయాణికులు, ఆటో డ్రైవర్లను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవడం ట్రాఫిక్ పోలీసులు ప్రధాన లక్ష్యమని.. రానున్న రోజుల్లో వరంగల్, హనుమకొండ పరిధిలోని లైసెన్స్ లేని ఆటో డ్రైవర్లకు సైతం లైసెన్స్‌లు అందజేయడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆటో డ్రైవర్లకు తెలిపారు.



## కర్బుజ కాయ మీద అమ్మవారి అద్భుత చిత్రాన్ని చిత్రించిన రామకోటి రామరాజు

వాయిస్ టుడే అక్టోబర్ 4( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా గజ్వేల్ దుర్గాదేవి శరన్నవరాత్రులు పురస్కరించుకుని కర్బుజ్ కాయ మీద కళానైపుణ్యంతో అమ్మ చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో శుక్రవారం నాడు ఆవిష్కరించి పూజించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యకులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మదయ ఉంటే అన్ని జరుగుతాయన్నారు. దుర్గాదేవి నవరాత్రులు కూడా భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు. మహిళలందరు కూడా వడిబియ్యం సమర్పించు కుంటారు. ఆది పరాశక్తిని నియమ నిష్ఠలతో 9రోజులు భక్తులు మాల ధరించి దీక్ష వహిస్తారు. జై దుర్గామాత నామాన్ని స్మరిస్తూ ఉంటారు. కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా భక్తులు కొలుచుకుంటారన్నారు.

## బొంతుపల్లిలో విద్యుత్ సబ్ స్టేషన నిర్మాణ స్థలం సర్వే

**ప్రభుత్వ భూమి సర్వే నంబర్131లో సర్వే**




వీణవంక అక్టోబర్ 4 (వాయిస్ టుడే) : కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలోని బొంతుపెల్లి గ్రామ శివారులో శుక్రవారం రోజు ప్రభుత్వ భూమి అయినటువంటి సర్వే నంబర్ 131 లో సర్వే చేయడం జరిగింది. వీణవంక మండల తహశీల్దార్ ఆదేశాల మేరకు గిరిదావర్ వీణవంక, బొంతపల్లి గ్రామ శివారులో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ స్థలం కొరకు, సర్వే నంబర్ 131 లో ప్రభుత్వ భూమి అణువుగా ఉన్నదని, సదరు భూమి సంబంధిత విద్యుత్ చల్లూర్ ఎఇఇ కి అప్పగించుటకు, తహసిల్దార్ వీణవంక ఆదేశాలు జారీ చేశారని తెలియజేసినారు. బొంతుపల్లి గ్రామ శివారులో ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 131 విస్తీర్ణం 0– 20 గుంటల ప్రభుత్వ భూమిని విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ స్థలం కొరకు అనువుగా ఉన్నదని తేదీ 2021 సెప్టెంబర్ లో అప్పటి వీణవంక మండలం సర్వేయర్, వీణవంక తహసిల్దార్ ఆదేశాల మేరకు వచ్చి, అట్టి భూమిని కొలిచి, సదరు భూమికి, పంచనామ రిపోర్టు ఇవ్వడం జరిగింది. తిరిగి మరలా అట్టి దానిని మూడు సంవత్సరాల తర్వాత మరలా ఇప్పుడున్న వీణవంక మండల తహసిల్దార్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 131 లో ప్రభుత్వ భూమిని గుర్తించి, విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ స్థలం కొరకు మండల సర్వేయర్ మోకా మీదికి వచ్చి, గ్రామస్తుల అందరి సమక్షంలో అద్దులు గుర్తించి, గుర్తించిన ప్రదేశంలో హద్దురాళ్ళు వేసుకోవాలని సూచించారు. అట్టి హద్దుల వివరాలు: తూర్పు : ఆర్ అండ్ బి రోడ్, పడమర: రేవెల్లి ఓదెలు వ్యవసాయ భూమి. ఉత్తరం: గంగారం గ్రామానికి వెళ్లే దారి (రోడ్). దక్షిణం: చదువు నరసింహారెడ్డి వ్యవసాయ భూమి కలదు, అని గ్రామస్తుల అందరి సమక్షంలో మండల సర్వేయర్ శ్రీనివాస్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో చదువు జయపాల్ రెడ్డి, ఎండి సలీం, బి కిట్టు, మహంకాళి శ్రీనివాస్, కోరి కంటి రాజు, మహంకాళి తిరుపతి మొదలగు వారు పాల్గొన్నారు.





## నీటి సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడండి

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

**దేశాయి పేట ఫిల్టర్ బెడ్ ఆకస్మిక తనిఖీ**

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 04 నీటి సరఫరా లో అవాంతరాలు లేకుండా చూడాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శుక్రవారం నాడు దేశాయిపేట లోని ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ ను మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి నీటి సరఫరా తీరు నీటి నాణ్యత నిర్ధారణ ను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధర్మా సాగర్ నుండి వచ్చే నీటి లో (రా వాటర్) మలినాలు తొలగించడానికి అందులో కలిపే రసాయనాల మోతాదును మేయర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీటి లో మురికిసాంద్రత పెరిగినందున ఆలం తో పాటు క్లోరిన్ యొక్క డోసు పెంచి శుద్ధికరించాలని నీటి నాణ్యత ఆధారం గా కార్బన్ ను జత చేయాలని సూచించిన మేయర్ ప్రజలకు నీటి సరఫరా లో ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన త్రాగు నీరు అందేలా చర్యలు చేపట్టాలని మేయర్ అన్నారు. అంతకు ముందు నీటి నాణ్యత నిర్ధారణకు నిర్వహించిన పరీక్షలను మేయర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ శ్రీనివాస్ డి ఈ లు రంగారావు కృష్ణమూర్తి రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## మార్కెట్‌లో వాచ్‌మెన్‌గా రిటైర్ అవుతున్న ఫంక్షన్‌లో పాల్గొన్న జిల్లా అధికారి నరేందర్ రెడ్డి, నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్



తొర్రూర్ అక్టోబర్ 04 వాయిస్ టూడే: వ్యవసాయ మార్కెట్ కమిటీ లు ఈ రోజు వాచ్ మెన్ గా పని చేసే సుమారు 22 సంవత్సరాల సుదీర్ఘం గా పని చేశారు.వారు మొదట గా మరిపెడ మండలం జన్మించి అక్కన్నే విద్యాభ్యాసం కొన సాగించి మొదటి సారి గా ములుగు జిల్లా లో పని చేశారు ఆ తర్వాత వరంగల్ జిల్లా అతి పెద్ద మార్కెట్ లో ఎనుమాముల మార్కెట్ లో పని చేసే కొడకండ్ల మార్కెట్ లో చివరి రోజు గా ఈ రోజు పదవి విరమణ పొందు తున్న కార్యక్రమాని కి నిర్వహించిన కిట్ కమిటీ సెక్రటరీ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశాని కి ముఖ్య అతిథి గా విచ్చేసిన జిల్లా అధికారి నరేందర్ రెడ్డి,నేషనల్ హ్యూమన్ రైట్స్ సొసైటీ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్, బికె.వీరయ్య, జ్యోతి, సునిల్, వెంకన్న, వెంకటేశ్వరి, శ్రీను, మల్లిక, కృష్ణమూర్తి, సర్దార్, సత్యనారాయణ, యాకుపాషా,లవిశెట్టి.వెంకటరమణ,షమీనాబేగం,కుటుంబ సభ్యులు బంధు మిత్రులు చేస్తున్న సిబ్బంది అందరు పాల్గొని అనుభవాల ను చెప్పడం జరిగింది.



## కోర్టు ఆవరణలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

హుజూరాబాద్ అక్టోబర్ 4 (వాయిస్ టుడే): హుజూరాబాద్ కోర్టు ఆవరణలో శుక్రవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ ఇంచార్జీ సీనియర్ సివిల్ జడ్జీ కె. వెంకటేష్, మున్సిఫ్ మేజిస్ట్రేట్ జి.స్వాతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళా న్యాయవాదులు, కోర్టు మహిళా ఉద్యోగులు రంగురంగు పూలతో బతుకమ్మలను అలంకరించారు.న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానం చేశారు.మొదటి బహుమతి జూనియర్ సివిల్ జడ్జీ కోర్టుకు, రెండవ బహుమతి రెండవ అదనపు మేజిస్రేట్ కోర్టు, మూడవ బహుమతి మొదటి అదనపు మేజిస్ట్రేట్ కోర్టు ,కన్సోలేషన్ బహుమతులు బార్ అసోసియేషన్,సీనియర్ సివిల్ జడ్జీ కోర్టులు దక్కించుకున్నాయి.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్, బత్తుల తిరుపతి, బండి రమేష్, ఎజిపి గుర్రం శ్రీనివాస్, ముక్కెర రాజు, నల్ల భూమిరెడ్డి, బండి కళాధర్, లక్మనమూర్తి, శ్రీధర్ బాబు,ముస్తఫా,సాంబమూర్తి,యం సదయ్య, నూతల శ్రీనివాస్ కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం, 5 అక్టోబరు 2024



# ఎక్సైజ్ అధికారుల దాడి

## ఐదు లీటర్ల సారా స్వాధీనం

వాయిస్ టుడే. న్యూస్ చింతలపాలెం ప్రతినిధి: సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం చింతలపాలెం మండలం ఎర్రగుంట తండా గ్రామంలో చింతలపాలెం పోలీస్ మరియు ఎక్సైజ్ పోలీసులు కలిసి ఉమ్మడిగా తనిఖీ చేయగా ఎర్రగుంట తండా గ్రామానికి చెందిన భూక్యా వీరన్న ఇంటి వద్ద ఐదు లీటర్ల సారా స్వాధీనం చేసుకోవడం జరిగింది. 150 లీటర్ల బెల్లం పానకం పారబోయడం జరిగింది. స్వాధీనం చేసుకుని భూక్య వీరన్న పై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ దాడిలో. ఎక్సైజ్ ఎస్సై దివ్య. చింతలపాలెం మండల్ ఎస్సై అంతిరెడ్డి. స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఘనంగా మాజీ సర్పంచ్ ఎర్ర యాదమ్మా 8వ వర్ధంతి

వాయిస్ టుడే అక్టోబర్ 4( సిద్ధిపేట జిల్లా ప్రతినిధి) సిద్దిపేట్ జిల్లా వెంకటాపూర్ ఎర్ర యాదమ్మ 8వ వర్ధంతి సందర్భంగా వెంకటాపూర్ గ్రామంలో ఉన్నటువంటి వృద్ధులకు జ్ఞాపకార్థంగా కుమారుడైన ఎర్ర ప్రకాష్, ఎర్ర విజయ్ కుమార్, ఈశ్వరయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వెంకటాపూర్ గ్రామంలో ని వృద్ధులకు మరియు గ్రామ ప్రజలకు దుప్పట్ల పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎర్ర ప్రకాష్ మాట్లాడుతూ 1995 సంవ,,నుంచి 2001 వరకు మా అమ్మగారు వెంకటాపూర్ సర్పంచ్ కొనసాగి మా ఊరికి ఎన్నో అభివృద్ధి పనులు మరియు పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం గ్రామానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని తనవంతు సహాయా సహకారాలు అందించారాని అదేవిధంగా తన వంతు శాయశక్తుల కృషి చేశారని తను మన మధ్యలో లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే ఉన్నారని ఆమె కలలు కన్నా ఆశయాల కోసం భవిష్యత్తులో మా అమ్మ అడుగుజాడల్లో నడిచి అమ్మ ఆశయాలను కొనసాగిస్తామని, తనవంతుగా గ్రామ అభివృద్ధి కి తోడ్పడతానని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు దేవేందర్ రెడ్డి,గోపని లక్ష్మీ మల్లయ్య, రాజమహమ్మద్,గజ్జల ఎల్లయ్య,( బీడీఎస్ఎఫ్ ) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దబ్బేట ఆనంద్.( ఎన్ హెచ్ పి ఎస్ ) సిద్దిపేట జిల్లా కన్వీనర్ షేక్ దస్తగిరి.కోటగిరి పాపయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుబ్బ దుర్గయ్య, ఎర్ర కృష్ణ,దేవయ్య, హమాలీ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మామిడాల కనకయ్య . గోపాని చంద్రం,ఎర్ర సుధాకర్ దబ్బేట దాసు, స్వామి, కనకరాజు, భగవాన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న దేవరపల్లి

ముదిగొండ మండలం అక్టోబర్ 4 వాయిస్ టుడే : ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వాక వెంకటేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మం కోదాడ ఎక్స్ రోడ్ విజయవాడ వెళ్లే దారిలో ఫ్యామిలీ ధాబా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండపల్లి మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ దేవరపల్లి అనంత రెడ్డి, మరియు వాకా వెంకటేష్ రెడ్డి, జోల కంటి సంజీవరెడ్డి, ఏపూరి ఉపేంద్ర, సాహెబ్ రఫీ, పాదర్తి రాంప్రసాద్, కట్టకూరి ఉమారావ్, వాకధాని కన్నయ్య, బట్టు బసవరాజు, ఎండి ఖాసీం బాబు, తోట మల్ల ఉదయ్ రాజ్, రెంటాల వెంకటేష్, కొమ్ము ఉపేందర్,సయ్యద్ రఫీ తదితర నాయకులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ఇరువురు అరెస్ట్

ఏలూరు, అక్టోబర్ 4 (వాయిస్ టుడే ప్రతినిధి) ఏలూరు ఒకటవ పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఏడాది ఆగస్టు నెలలో జరిగిన బంగారు గొలుసు దొంగతనం కేసులో ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. రాత్రి సమయంలో ఒక మహిళ మెడలో బంగారు చైనును చోరీచేసిన నిందితులను పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి మూడు బంగారు చైన్లు,ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఏలూరు మండలం పైడి చింతలపాడు గ్రామానికి చెందిన రాఘవేంద్ర ప్రసాద్, రవీంద్ర ప్రసాద్ లను పోలీసులు అరెస్టు చేశారు. మీరు ఇరువురు కవలలు అని పోలీసులు తెలిపారు. ఈ కేసు దర్యాప్తు లో చురుకుగా పాల్గొన్న ఏలూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ జి .సత్యనారాయణ , సబ్-ఇన్స్పెక్టర్ ఎస్.కె .మదీనా బాషా మరియు టీం సభ్యులు హెడ్ కానిస్టేబుల్ ఎం . వెంకటేశ్వరరారావు, పోలీస్ కానిస్టేబుల్ ఆర్ .మోహన్ కృష్ణ, బి . నాగార్జున, సిహెచ్ .లక్ష్మీనారాయణ, మరియు మరొక టీం ఇంచార్జ్ అయిన గణపవర సిఐ ఎం వి .సుభాష్ మరియు వారి సిబంధి మరియు సాంకేతిక సహకారం అందించిన మాట్రిక్స్ సెక్యూరిటీ సర్వే లైన్స్ సంస్థ సభ్యుడు జి ఎస్ ఎస్ ఎన్ . వర్మ లను ఏలూరు జిల్లా ఎస్పి కె .ప్రతాప్ శివ కిషోర్ ప్రత్యేకంగా అభినందించారు.



# 4 కోట్ల గంజాయి దగ్ధం

## మూడు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో 1065.13 కేజీల గంజాయి దాహనం

భద్రాద్రి కొత్తగూడెం వాచ్ టుడే అక్టోబర్ 4: ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ ఏఓబీ నుంచి తెలంగాణ, కర్ణాకట, మహారాష్ట్ర, తమిళనాడు,గోవా రాజస్థాన్‌తో పాటు పలు రాష్ట్రాలకు సరపరా అవుతున్న గంజాయిని తీసుక వెళ్లాలంటే వయా ఖమ్మం, భద్రాచలం మీదుగా వెళ్లాల్సిందే. ఖమ్మం, కొత్తగూడెం జి ల్లాల ఎక్సైజ్ అధికారులు, ఎస్టీఎఫ్, డీటీఎఫ్ టీమ్‌లు కలిసి పట్టుకున్న గంజాయిని ఉన్నతాధికారుల అదేశాల మేరకు దగ్ధం చేశారు. ఖమ్మంలో గంజాయిని, రంగారెడ్డి జి ల్లాలో రూ.1.87 కోట్ల విలువ చేసే మద్యాన్ని ధ్వంసం చేశారు.

భద్రాది కొత్తగూడెం జి ల్లాలోని మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలోని 1065.13 కేజీల గంజాయిని శుక్రవారం దగ్ధం చేశారు. భద్రాది కొత్తగూడెం పరిధిలోని పాల్వంచ, అశ్వరావుపేట, మణుగూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 22 కేసుల్లో పట్టుకున్న గంజాయిని డైరెక్టర్ ఆఫ్ ఎన్‌పోర్స్‌మెంట్ విబి కమలాసన్‌రెడ్డి అదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్థన్‌రెడ్డి పర్యవేక్షణలో అసిస్టేంట్ కమిషనర్ గణేష్ దగ్గరుండి గంజాయిని దగ్ధం చేయించారు.

ప్రభుత్వ అమోదిత డిస్ట్రాయిడ్ కన్సటింగ్ ఖమ్మంలోని టీఎన్‌టీయుసి ఏ డబ్ల్యు ఎస్ కంపెనీ లో గంజాయిని దగ్ధం చేయించారు. దహనం చేయబ డిన గంజాయి విలువ రూ.4 కోట్ల మేర ఉంటుందని ఎక్సైజ్ అధికారులు అంచనాలు వేశారు. పాల్వంచ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో




17 కేసుల్లో 1036.43 కిలోల గంజాయి, ఆశ్వరావుపేట్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసులో 2.8 కిలోల గంజాయి, మణుగూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 4 కేసుల్లో 25.9 కిలోల గంజాయిని దగ్ధం చేయించారు. మొత్తం 22 కేసుల్లో 1065.13 కిలోల గంజాయిని దాహనం కాబడింది. అసిస్టేంట్ కమిషనర్‌తోపాటు ఎక్సైజ్ సూపరిండెంట్ జానయ్యతోపాటు ఇతర సీఐలు, ఎస్సైలు ఈ గంజాయి దహనం కేసులో పాల్గన్నారు. ఆక్టోబ రు 1న ఇదే ఖమ్మంలో రూ. 2.80 కోట్ల విలువ చేసే 1120 కిలో గంజాయిని కూడ దగ్ధం చేయించారు. మొత్తంగా ఉమ్మడి ఖమ్మం జి ల్లాలో రూ. 6.80 కోట్ల విలువ చేసే 2185 కిలోల గంజాయి దాహనం కాబడింది.



# ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్‌కు కలిసిన సామాజిక కార్యకర్త బీవీ రెడ్డి

అనంత పురం అక్టోబర్ 04 వాయిస్ టుడే : కాలుష్య నియంత్రణ మండలి ఉమ్మడి అనంతపురం జిల్లా ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గా నూతనంగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బి వై.ముని ప్రసాద్ ని రాంనగర్ లోని వారి కార్యాలయంలో పర్యావరణ సామాజిక కార్యకర్త బీవీ.రెడ్డి ఆనంద వర్ధన్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇంజనీర్ ముని ప్రసాద్ కు బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి ని మర్యాద పూర్వకంగా కలిసిన బత్తుల శంకర్ బాబు



వాయిస్ టుడే ప్రతినిది (హుస్నాబాద్/ కోహెడ)అక్టోబర్ 04: కరీంనగర్ మహాశక్తి ఆలయంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి గౌ.శ్రీ. బండి సంజయ్ కుమార్ ను బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్ బాబు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలను అన్న గారి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారు. అనంతరం అమ్మవారి మాలధారణలో ఉన్న బండి సంజయ్ కుమార్ ఆశీస్సులు తీసుకున్నారు. ఇందులో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోల్లపెల్లి వీరాచారి, హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, తదితరులు ఉన్నారు.

# భౌతిక శాస్త్రంలో పిడిశెట్టి సంపత్‌కీ డాక్టరేట్

## హర్షం వ్యక్తం చేసిన గ్రామప్రజలు.



వాయిస్ టుడే ప్రతినిధి (హుస్నాబాద్/ కోహెడ )అక్టోబర్ 04:సిద్దిపేట జిల్లా కోహెడ మండలం వెంకటేశ్వరపల్లె గ్రామానికి చెందిన పిడిశెట్టి లక్ష్మి - భూమయ్య గారి 2వ సంతానమైన పిడిశెట్టి సంపత్ చిన్నప్పటినుండి చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచేవారు. ప్రాథమిక విద్యాబ్యాసం కోహెడలో ఇంటర్ హుస్నాబాద్ మరియు డిగ్రీ కరీంనగర్ లోని ఎస్సారార్ కళాశాలలో పూర్తిచేసిన సంపత్ నిజాం కాలేజీలో తన పి.జి పూర్తిచేశారు బి.ఈడి పూర్తి చేసిన సంపత్ అనంతరం సీ ఇఐ ఎస్ ఆర్ యూజీసీ నెట్ లో ఆలిండియా 87 వ ర్యాంకు సాధించి ఉస్మానియా యూనివర్సిటీలో సీనియర్ ప్రొఫెసర్ డి.కరుణాసాగర్ ఆధ్వర్యంలో భౌతిక శాస్త్రంలో పరిశోధనలు జరిపినందుకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. అంతే కాకుండా పిడిశెట్టి సంపత్ వరుసగా ట్రైబల్ వెల్ఫేర్ లో టీజీటీ - సైన్స్ , హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్ -2 మరియు మైనారిటీ గురుకుల సొసైటీ లో ప్రిన్సిపాల్ గా మూడు ఉద్యోగాలు సాధించారు. పిడిశెట్టి సంపత్ ప్రస్తుతం తిమ్మాపూర్ లోని మానకొండూర్ మైనారిటీ గురుకుల ప్రిన్సిపాల్ గా సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు , గురువులకు సోదరులకు మరియు తనకు సహకరించిన మైనారిటీ సొసైటీ లోని అధికారులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు పిడిశెట్టి సంపత్ కృత్షతలు తెలిపారు.

# గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవారు




రాయికల్:వాయిస్ టుడే : రాయికల్ పట్టణంలోని చండీ పరివార్ గుడికోట ఆధ్వర్యంలో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠించిన అమ్మవారు శుక్రవారం 2వ రోజు శ్రీ గాయత్రి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు మునుగోటి సాయి సుధీర్ శర్మ దీక్షాపరుల సహకారంతో అమ్మవారిని గాయత్రి దేవి గా శోభాయ మానంగా అలంకరించారు. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి మాల దారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందజేత

**రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్**

**ఇచ్చిన హామీలు ప్రాధాన్యత క్రమంలో అమలు**

**త్వరలో రైతులకు ఇన్పుట్ సబ్సిడీ**

**సమిశ్రగూడెం మండల స్థాయి సమీక్షలో మంత్రి దుర్గేష్..**



నిడదవోలు, అక్టోబర్ 4 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత కార్యక్రమాలను ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో క్షేత్రస్థాయిలో అర్హులైన అందరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.శుక్రవారం స్థానిక సమిశ్రగూడెం ఎంపీడిఓ కార్యాలయ సమావేశమందిరంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి సమీక్ష సమావేశానికి మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మండల స్థాయి అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమ పాళ్లలో అందిస్తూ పరిపాలన కొనసాగించేలా అధికారులు దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విధి విధానాలవేమేరకు క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన పనులను కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని పనులు చేసేందుకు అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు. గత మాసంలో ప్రతిపాదించిన పనులు ఎ మేరకు అయ్యాయి, రాబోయే మాసంలో ఏయే పనులను చేపట్టాలనే లక్ష్యంతో అధికారులు ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసుకొని ఆ దిశగా లక్ష్యసాధన చేయాలన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు జులై మాసం నుంచి 4 వేల రూపాయలు, లబ్ధిదారులకు ప్రతి నెల ఫస్ట్ తేదీన క్రమం తప్పకుండా అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మండలంలో అమలు వ్యవసాయం, ఇరిగేషన్, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, సంక్షేమ పథకాలు, వివిధ రకాల. పింఛన్లు అమలు పై సమీక్షించారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు అందించవలసిన బాధ్యత ఉద్యోగులపై ఉందన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. నియోజకవర్గం లో రహదారులు, డ్రైన్స్ అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున ప్రతిపాదన రూపొందించడం జరిగిందన్నారు. వేసిన రహదారులు పాడవకుండా డ్రైనేజీ నిర్మాణం కూడా చేపట్టడం వల్ల రోడ్లు దెబ్బతినకుండా ఉంటాయన్నారు. నియోజకవర్గం లో ఆయా గ్రామాల వారి చేపట్టవలసిన పనుల వివరాలు తన దృష్టికి తెస్తే వాటి నిర్మాణానికి ఖర్చయ్యే నిధులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటానని మంత్రి అన్నారు. నిడదవోలు నియోజకవర్గంలో ఉన్న ఎర్రకాలువల్ల పంట పొలాలు ముంపు గురై రైతాంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ ఏడాది జులై ఆగస్టు సెప్టెంబర్ మాసాల్లో అధిక వర్షాలు కారణంగా ఎర్ర కాలువ ఉధృతిని మనం చూసామన్నారు. అందుకు సంబంధించిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ కూడా అందజేసే విధంగా తగు చర్యలు చేపట్టడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. ఎర్రకాలువ ముంపు నివారణకు శాశ్వత పరిష్కారం చేసే దిశగా ఆధునికరం చేసే పనులను త్వరలో ప్రభుత్వం చేపడుతుందని మంత్రి అన్నారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ స్థానిక నాయకులు అధికారులతో కలిసి నిడదవోలు లోని చిన కాశి రేపు వద్ద పాడైన బ్రిడ్జిని పరిశీలించారు. పొలాలకు వెళ్లాలన్న, స్మశాన వాటికి చేరుకోవాలని ఈ బ్రిడ్జి ఎంతో కీలకమని ప్రస్తుతం శిధిలావస్థలో ఉందని దీని స్థానంలో నూతన బ్రిడ్జిని నిర్మించాలని స్థానికులు మంత్రికి వివరించారు. నూతన బ్రిడ్జి ఏర్పాటుకు అధికారులతో చర్చించి తదుపరి చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపిడిఓ,ఎంపీపీ. తిరుమల్ల భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ కానుబో యిన ప్రభావతి, జడ్పిటిసి సభ్యుడు, కొయ్య సూరిబాబు, యం. పి. డి. ఓ, పి.శామ్యూల్, తాహిసిల్దార్, బి.నాగ రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాత ఆలయంలో లలితా దేవిగా అమ్మవారు



మక్తల్ అక్టోబర్ 4 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ పట్టణంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి మాత లలిత దేవి అలంకరణలో దర్శనం ఇచ్చారు, ఉదయం గణపతి ప్రార్ధన సాయంత్రం సామూహిక కుంకుమార్చన బతుకమ్మలను ప్రతి ఇంటి నుంచి అంగరంగ వైభవంగా తయారు చేసుకుని ఆలయంలో మహిళలు, చిన్నారులు,ఆటపాటలతో , దండియా నృత్యాలతో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ బతుకమ్మ పాటలతో దేవాలయ ప్రాంగణం మొత్తం మారుమ్రోగింది, అనంతరం భజన భక్తులు భజనలతో పాటలు పాడుతూ వారితో పాటు వచ్చిన భక్తులు శ్రద్ధతో, భక్తితో భజనలు చేశారు, ఉదయం నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ కోరికలు తీర్చుకుంటున్నారు,కమిటీ సభ్యులు మాట్లాడుతు కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా అమ్మవారు కొలువై ఉన్నారని,అమ్మవారు ఇక్కడ వచ్చి స్వయంగా కొలువై ఉన్నారని ఈ క్షేత్రం ఎంతో పవిత్రమైనదని ఇక్కడ ఏదైనా కోరిక కోరుకుంటే కచ్చితంగా నెరవేరుతుందని ప్రజల నమ్మకం ,సాయంత్రం అమ్మవారు గరుడ వాహనం పై దర్శనమిచ్చారు, పూజ కార్యక్రమం లో చిన్నారులు, మహిళలు, పురుషులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయినారు, అనంతరం వచ్చిన భక్తులకు అల్పాహారం వితరణ చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, పట్టణ ప్రజలు, భక్తులు,చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణా నదిలో తండ్రి అస్తికలు నిమజ్జనం చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తన తండ్రి దివంగత నలమాద పురుషోత్తం రెడ్డి గారి అస్తికలను శుక్రవారం రోజున కృష్ణా నదిలో నిమజ్జనం చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి గారు ఇటీవలనే దివంగతులైన విషయం విదితమే. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండలం మట్టపల్లి లోని అత్యంత పురాతనమైన శ్రీశ్రీశ్రీ మట్టపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం సన్నిధి గుండా ప్రవహిస్తున్న కృష్ణా నది సంగమంలోఅపరాండం వేళా శాస్త్ర యుక్తంగా నిమజ్జనం నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంట ఆయన సోదరులు ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఛాంపియన్షిప్ సాధించిన మహిళా కానిస్టేబుల్‌ని అభినందించిన ఎస్పీ



రాజమహేంద్రవరం, అక్టోబర్ 4 (వాయిస్ టుడే ప్రతినిధి): జాతీయస్థాయి యోగ ఛాంపియన్ షిప్ లో రెండవసారి పతకం సాధించిన మహిళా కానిస్టేబుల్ ను తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ అభినందించారు. జాతీయ స్థాయిలో రెండవసారి కాంస్య పతకం ను మహిళ కానిస్టేబుల్ రోహిణి సాధించారు. ఈమె తూర్పుగోదావరి జిల్లా పోలీసుశాఖలో సైబర్ ల్యాబ్ లో మహిళ కానిస్టేబులుగా పని చేస్తున్నారు. రోహిణి ఇటీవల చత్తీస్ ఘడ్ రాష్ట్రం బిలాయ్ లో జరిగిన ఆల్ ఇండియా పోలీసు క్లస్టర్ ఛాంపియన్ షిప్ 2024-25 పోటీల్లో పాల్గొని, రెండవసారి కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఛాంపియన్షిప్ గెలుపొందిన రోహిణి ఎస్పీ నరసింహ కిషోర్ ని మర్యాద పూర్వకంగా కలవగా, ఎస్పీ మహిళా కానిస్టేబుల్ ను ప్రత్యేకంగా అభినందించి, ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులో కూడా కొనసాగించి, జాతీయ స్థాయి లో మరెన్నో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ( లా అండ్ ఆర్డర్) అల్లూరి వెంకట సుబ్బరాజు పాల్గొన్నారు.

## నూకల నరేష్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు: దేవరపల్లి



ముదిగొండ మండలం అక్టోబర్ 4 వాయిస్ టుడే : సీనియర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి గత కొంత కాలంగా హార్ట్ స్టంట్ తో హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శుక్రవారం 3 గంటల ప్రాంతంలో తుది శ్వాస విడిచారు.. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ముఖ్య అనుచరుడు దేవరపల్లి అనంత రెడ్డి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గ రాజకీయాలలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారని నరేష్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు.

## డీఎస్సీలో జిల్లా టాపర్‌ను సత్కరించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



మక్తల్ అక్టోబర్ 04 వాయిస్ టుడే ప్రతినిధిబీ తాజాగా విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో పీఈటీ విభాగంలో జిల్లా మొదటి ర్యాంక్ సాధించిన కాచ్ వార్ వాసి విద్యాసాగర్ గౌడ్ ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇప్పటి వరకే గురుకుల పీఈటీ, గురుకుల పీడీగా ఇప్పటికే ఉద్యోగాలు సాధించగా... తాజాగా డీఎస్సీలో పీఈటీగా మూడో ఉద్యోగం సాధించిన విద్యాసాగర్ ను ఆదర్శం గా తీసుకొని నియోజకవర్గ యువత ఉద్యోగాలు సాదించి మంచి భవిష్యత్ ను నిర్మించుకోవాలని ఆకాంక్షిచారు. కార్యక్రమం లో మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, టౌన్ అధ్యక్షుడు బోయ రవికుమార్, మాగనూరు మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, కాచ్ వార్ మధన్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, వెంకటేష్, విశ్వనాథ్, నగేష్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలో చేసింది ఏమీ లేదు

**లడ్డు విషయంలో సుప్రీంకోర్టు చంద్రబాబుకు మొట్టికాయలు వేసిన బుద్ధి రాలేదు**

**రాష్ట్ర వ్యాప్తంగా లక్ష పెన్షన్లు తొలగించారు**

**రైతులకు రైతు భరోసా లేదు తల్లులకు పంగనామాలు**

**మూడు లక్షల ఉద్యోగాలను తొలగించారు**

**కూటమి ప్రభుత్వ అనుచరులకే బ్రాందీ షాపులు**

**రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి**

అనంత పురం అక్టోబర్04 వాయిస్ టుడే : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనలో చేసిందేమీ లేదని, చెప్పిన సూపర్ సిక్స్ పథకాలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుపతి తిరుమల లడ్డు విషయంలో మాట్లాడిన మాటలు చాలా దారుణంగా ఉన్నాయని మత విద్వేషాలు సృష్టిస్తున్నారని సుప్రీంకోర్టు ముఖ్యమంత్రి చంద్రబాబు కు మొట్టికాయలు వేసిన సిగ్గు రాలేదని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే వైయస్ఆర్సీపీ నేత తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.



అనంతపూర్ నగరంలోని రెండవ రోడ్డులోని వైయస్సార్సీపి కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు లక్షల ఉద్యోగులను తొలగించారన్నారు. వాలంటీర్లను, మద్యం షాపుల్లో పనిచేసేవారిని తొలగించడం జరిగిందన్నారు. అలాగే విశాఖ ఉక్కు పరిశ్రమంలో ఉన్న ఉద్యోగాలను కూడా తీసివేయడం జరిగిందన్నారు. వైసీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి గత ప్రభుత్వంలో రాష్ట్రంలో ఇరవై ఒక్క లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చారని 11 లక్షల ఇల్లు పూర్తిచేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతంలో మిగిలి ఉన్న ఇళ్లను కూడా పూర్తి చేయకుండా లబ్ధిదారులను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. అమరావతి రాజధానికి పనికి రాదని చెప్పిన ప్రస్తుతం ఇటీవల కురిసిన వర్షాలతో అమరావతి పూర్తిగా మునిగిపోయిందని అక్కడ నేలలు బాగా లేవని చెప్పిన తమ సామాజిక వర్గం వారు అమరావతి ప్రాంతంలో ఎక్కువ జనాభా ఉండడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు అక్కడే రాజధాని ఏర్పాటు చేయడానికి 15000 కోట్ల రూపాయల నిధులను రుణముగా తీసుకురావడం జరిగింది అన్నారు. 99 రూపాయలకే మద్యం బాటిల్లను అమ్ముతామని చెప్పి తన అనుచరులకు బ్రాందీ షాపులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మద్య నిషేధం చేస్తానని చెప్పి విచ్చలవిడిగా బ్రాందీ షాపులు ఏర్పాటుచేసి కోట్ల రూపాయలు దండుకుంటున్నారన్నారు. అంగన్వాడి వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశా వర్కర్లకు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోట్ల రూపాయలు దండుకుంటున్నారన్నారు. టిడిపి ఎమ్మెల్యేలు ఒక్కో పోస్ట్ కి లక్ష రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. 99 రూపాయలకే మద్యం బాటిల్లు అందిస్తామని చెప్పి టెండర్ల పేర్లతో 150 రూపాయలు వసూలు చేయడానికి కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతోందన్నారు. రాయలసీమ అన్ని రంగాల్లో వెనుకబడి ఉందని ప్రాజెక్టులు పూర్తి చేయాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రభుత్వం మహిళలకి ఎప్పుడూ అండగా ఉంటుంది..

**ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు..**

**" మీ భద్రత మా బాధ్యత" కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే..**

రాజమహేంద్రవరం, అక్టోబర్ 4 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వారికి అండగా నిలబడుతుందని సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన "మీ భద్రత మా బాధ్యత" కార్యక్రమంలో స్థానిక నాయకులు అధికారులతో కలిసి శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఏర్పాటు సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఎప్పుడు అండగా ఉంటుందని, మహిళల గౌరవ మర్యాధులకు ఎవరు విఘాతం కలిగించినా వారు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడేది లేదని ఆయన అన్నారు. ముఖ్యంగా యువత మహిళల పట్ల గౌరవంగా ఉండాలని, అదేవిధంగా సమాజంలో బాధ్యతయుతమైన పౌరులుగా తమ బాధ్యతలు నిర్వహిస్తూ సమాజాభివృద్ధికి తోడ్పడాలని ఆయన హితవు పలికారు. కొంతమంది యువకులు గంజాయి ఇతర మత్తు పానీయాలకు బానిసలై తమ బాధ్యతలను మర్చిపోతున్నారని ఆవేదన చెందారు. మహిళా శక్తి అమోఘమైనదని వారు ఎటువంటి కార్యక్రమాన్ని తలపెట్టిన విజయవంతం అవుతుందన్నారు.మహిళల భద్రత అనేది సమాజంలోని అనేక అంశాలను ప్రభావితం చేసే క్లిష్టమైన అంశం అన్నారు. మహిళలు మరియు బాలికల భద్రతకు సంబంధించి అన్ని విధాల తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనికోసం మహిళా రక్షక్ అని నూతన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఆవిష్కరించినట్లు చెప్పారు. మహిళలు మరియు బాలికల రక్షణ కోసం జిల్లా పోలీసు లు అందుబాటులో పర్యవేక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. మహిళలు మరియు బాలికలపై నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితులోనూ ఉపేక్షించరని, అలాంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు పోలీస్ తీసుకుంటుందన్నారు. మీ భద్రత మా బాధ్యత అని, ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఎప్పుడు మీకు అండగా ఉంటుందని ఎటువంటి కష్ట మొచ్చిన తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు ఆదిరెడ్డి వాసు ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో అధ్యాపకులు, విద్యార్థుల తో కలసి మొక్కలు నాటారు. కార్యాక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## హుస్నాబాద్ కోర్టు ఆవరణలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**ఉద్యోగులతో కలిసి ఆనందోత్సవాలతో బతుకమ్మ ఆడిన జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివరంజని**

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 5 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని కోర్టు ఆవరణలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఉద్యోగులను వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో బతుకమ్మను ఆడారు ఈ కార్యక్రమంలో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శివరంజని అందరితో కలిసి బతుకమ్మ ఆడుతూ అందరితో కలిసి మెలిసి సంతోషంగా పండుగ జరిపారు ఈ కార్యక్రమంలో జడ్జ్ శివరంజని మరియు న్యాయవాదులు మరియు మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## ఎం.పీ నిధులతో దుర్గ దేవి ఆలయ అభివృద్ధి పనులకు హామి

రాయికల్ (వాయిస్ టుడే): రాయికల్ మండలంలోని మైతాపూర్ గనే గుట్ట పైన ఉన్న శ్రీ కనకదుర్గ దేవాలయాన్ని గ్రామానికి చెందిన యాటం కిషన్ రావు-అరుణ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన రహదారి నుండి ఆలయానికి పూర్తి సీసీ రోడ్డు నిర్మాణానికి,స్వాగత తోరణానికి,విద్యుత్ సౌకర్యానికి రాజ్యసభ సభ్యులు దామోదర్ రావు సహకారంతో నిధులు మంజూరు చేపిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వారిని ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సన్మానించి, అమ్మవారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ గన్నె రాజరెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు బుస గంగ మల్లయ్య, ఉపాధ్యక్షులు కె.జగదీశ్వర్ సభ్యులు అమరేందర్,రాజు,తిరుపతి,చిన్నకిష్టయ్య,శివనీతి గంగారెడ్డి పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 5 అక్టోబరు 2024




## రాయల్ సీడ్స్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

వాయిస్ టుడే అక్టోబర్ 4( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం నరసన్నపేట గ్రామంలో శుక్రవారం రాయల్ సీడ్స్ కంపెనీ రణధీర్ పత్తి కంపెనీ ప్రతినిధి ఏ వి నారాయణ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయల్ సీడ్ రణధీర్ పత్తి విత్తనాలతో ఒక పత్తి చెట్టుకు 90 నుంచి 110 కాయలు వరకు రావడంతో పాటు ఎలాంటి చీడపురుగులు లేకుండా ప్రతి పంట మిగతా పంటల కంటే ఎక్కువ పెరగడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు రణధీర్ పత్తి సాగు చేయడం వల్ల చీడపురుగులు తక్కువ ఉంటాయని రైతులకు శ్రమ తగ్గించడంతోపాటు అదిగా దిగుబడులు పొందవచ్చని మండలంలో చాలా గ్రామాలలో రాయల్ సీడ్స్ వారి రణధీర్ పత్తి సాగు చేసేందుకు ఉత్సాహంగా ఉన్నారని పత్తి రైతు నాణ్యమైనటువంటి రాయల్ సీడ్స్ పత్తి విత్తనాలను వాడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఆర్, వెంకట్, నర్సింలు, వంశీ, డిస్టిబ్యూటర్స్, రాజారెడ్డి, ఆరోగ్య రెడ్డి, రాయపరెడ్డి, జగదేపూర్ డీలర్స్, నాగరాజు, వెంకటేశం, శేఖర్, బల్లి శ్రీనివాస్, అధిక సంఖ్యలో రైతులు, తదితరులు పాల్గొన్నారు



## మానవ అభివృద్ధికి అవే కారణం

### సతీష్ కుమార్ మురిగిపూడి

నెల్లూరు, అక్టోబర్ 4 (వాయిస్ టుడే ప్రతినిధి) ప్రపంచ జంతు దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ నాలుగో తేదీన జరుపు కుంటారు. ఈ సందర్భంగా ఆర్.ఎస్.ఆర్. నగర పాలక ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు సతీష్ కుమార్ తన విద్యార్థులకు ఈ దినోత్సవం ప్రాముఖ్యత గురించి తన విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా తెలియజేశారు. ఈ భూమి మీద మనుషులుగా బతికేందుకు మనకు ఎంత హక్కు ఉందో అంతే హక్కు అన్ని జంతువులకు కూడా ఉంది. ఈ మూగ జీవాలను హింసించరాదు. వాటికి హాని కలిగించ రాదు అని తెలిపారు. ముఖ్యంగా జంతువులకు సహజసిద్ధమైన ఆవాసాలను కల్పించి అనేక జంతు జాతులను రక్షించడంతోపాటు వాటి సంక్షేమాన్ని గుర్తించడం అనేది ప్రధానం. ఈరోజును జంతు ప్రేమికుల దినోత్సవంగా కూడా పిలుస్తారు. మానవుని వివిధ కార్యక్రమాల వల్ల వివిధ రకాల జాతువులు నశించి పోయాయి,కొన్ని జీవుల జనాభా తగ్గి పోయాయి, రోజు రోజుకు తగ్గి పోతున్నాయి. దానివలన ప్రకృతి సమతుల్యత దెబ్బతినడం మానవుల అభివృద్ధికే ఆటంకం కలిగించడం జరుగుతున్నది. దీనిని గుర్తి చి అనేక దేశాల్లో వాటి అభివృద్ధికి అనేక చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. జంతు ప్రదర్శన శాలలు, జంతు సంరక్షక క్షేత్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. కొన్ని మంచి ఫలితాలను ఇస్తున్నాయి. మనం వాటి అభివృద్ధికి సహాయ పడాలి అని సతీష్ కుమార్ అన్నారు.

## పాములపర్తి గ్రామంలో రెండవ రోజు శ్రీ లక్ష్మీదేవి అవతారంలో అమ్మవారి దర్శనం

### పూజలో పాల్గొన్న జర్నలిస్టు దొడ్డాచారి నిహారిక దంపతులు

వాయిస్ టుడే అక్టోబర్ 4( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. రెండవ రోజు పూజలో జర్నలిస్టు ముమ్మడి దొడ్డాచారి నిహారిక దంపతులు పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు. నోట్లతో అమ్మవారిని అద్భుతంగా అలంకరించారు. అనంతరం శ్రీ లక్ష్మీదేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి టోకెన్ చీర 101 రూపాయలతో టోకెన్ తీసుకుని భక్తులు అదృష్టాన్ని పరీక్షించుకోవాలని శరావళి మాత ఉత్సవ సేవ సమితి తెలిపారు. ఈ కార్యక్రమంలో శరావళి మాత ఉత్సవ సేవ సమితి సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదు

**నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే ఇక సీజ్**

**పరిమితిని మించి ప్రయాణికులతో వాహనాలు నడపకండి**

**మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు**



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని శుక్రవారం కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ కే నరేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగం ఇతరుల ప్రాణానికి హాని కలిగిస్తుందని, కొందరు వాహనదారులు నిర్లక్ష్యంగా రోడ్లపై వాహనాలు నడుపుతూ ఇతర ప్రయాణదారులకు ప్రాణ సంకటాన్ని కలిగిస్తున్నారని అన్నారు. ఇక నుంచి కొత్తగూడెంలో ట్రాఫిక్ నిబంధన ఉల్లంఘించి అతివేగంగా వాహనాలు నడిపే వారిపై ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేశామని, అతిగా మద్యం సేవించి విచ్చలవిడిగా వాహనదారులు వాహనాలు నడిపే వారిపై చర్యలు తప్పవని అన్నారు. కొత్తగూడెంలో పలు ప్రాంతాల్లో రద్దీ ఉన్న ప్రదేశాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. జిల్లా ఎస్పీ, డిఎస్పి ఆదేశాల మేరకు నంబర్ ప్లేట్ లేని వాహనాలను, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని, పట్టుకొని పూర్తిస్థాయిలో వాహన పత్రాలను పరిశీలించి ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన నలుగురు వాహనదారుల లైసెన్సులు రద్దు చేసినట్లు తెలిపారు. కొత్తగూడెంలో ట్రాఫిక్ నిబంధనలు కటువుగా అమలు చేస్తామని తెలిపారు. జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ పోలీసులు చేపడుతున్న ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ కు వాహనదారులు ప్రజలు పూర్తిస్థాయిలో సహకారం అందించాలని కోరారు. ఇప్పటికే కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో వాహనదారులకు ప్రభుత్వ ఉద్యోగులకు, యువతకు ట్రాఫిక్ అనుసరించు విధానాలపై అనేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామని, అయినప్పటికీ కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరించి పోలీసు నిబంధనలను అతిక్రమిస్తూ రోడ్డు ప్రమాదాలలో వారి అమూల్యమైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అన్నారు. ప్రధానంగా నంబర్ ప్లేట్ లేని వాహనాలపై దృష్టి సారించామని ఈ విషయంలో ప్రభుత్వ శాఖల ఉద్యోగులైన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రయాణించే వారికి అనేక నష్టాలు వాటిల్లుతున్నాయని ఈ విషయంలో ప్రయాణకులు తప్పకుండా పోలీస్ సూచనలు పాటించాలని సూచించారు. పాఠశాలలు విడిచే సమయంలో చిన్నారులు రోడ్డు దాటుతూ ఉంటారని ఆ సమయంలో యువత విచ్చలవిడిగా అతివేగంగా వాహనాలు నడుపుతూ విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇలాంటి వారిపై ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా అమలు చేసి లైసెన్సులు రద్దు చేసేందుకు వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పత్తి, మిర్చి, వరి పంటలను పరిశీలించిన మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయచంద్ర



ముదిగొండ మండలం అక్టోబర్ 4 వాయిస్ టుడే : ముదిగొండ మండలంలోని గంధసిరి గ్రామంలో పత్తి మిర్చి మరియు వరి పంటలను మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయచంద్ర పరిశీలించారు గత కొంత కాలంగా కురిసినటువంటి అధిక వర్షాలకు ప్రత్తిలో రసం పీల్చు పురుగులు, గులాబీ రంగు పురుగు ఆశించినట్లు గుర్తించారు. రసం పీల్చు పురుగుల నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 నుంచి 0.4 గ్రాములు లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు .కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు లీటర్ నీటికి మరియు స్ట్రెప్టోసైక్లిన్ 1 గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు.గులాబీ రంగు పురుగు నివారణకు వేప నూనె 1500 పీపీఎమ్ 5 మిల్లీ లీటర్లు లీటర్ లేదా ప్రొఫెనోపాస్ 2 మిల్లీ లీటర్లు లేదా లాండాసైహాలేత్రిన్ 1 మిల్లీమీటర్ లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ప్రస్తుతం వరిలో ఆకుముడత ఆశిస్తున్నట్లు గమనించారు. దాని నివారణకు కారటప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లేదా క్లోరాన్ ట్రా నీలి ప్రోలు 0.3 మిల్లీ లీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. రైతులు ఎప్పటికప్పుడు పైరును గమనించుకొని సస్యరక్షణ చర్యలు చేపట్టినట్లయితే వీటినుంచి బయట పడే అవకాశం ఉందని రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



## శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట శ్రీరామ్ నగర్ లో శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు గాయత్రి దేవి అలంకారం లో భక్తులకు దేవి దర్శనం ఇచ్చారు . మాలా ధారణ స్వాములంత అమ్మవారిని లలిత సహస్ర నామాలతో కుంకుమ అర్చన చేశారు ఈ కార్యక్రమం లో మహిళా భక్తులు తమ కోరికలు తీర్చమని నిష్టతో నీకు పూజలు చేస్తామని మంగళ హారతులు పాడి నైవేద్యాలు సమర్పించారు. అమ్మవారి దర్శనం కోసం వివిధ కాలనీ మహిళలు తరలి వచ్చారు.



## బెల్లంపల్లిలో మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 4 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో ఛైర్పర్సన్ జక్కుల శ్వేత ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ సందర్భంగా మహిళా కౌన్సిలర్స్, ఆర్పీలు, ప్రజలు రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఆటపాటలతో ఘనంగా బతుకమ్మ వేడుకలు జరిపారు. బతుకమ్మకు ముద్దపప్పును నైవేద్యంగా సమర్పించారు.



## శుభం గార్డెన్స్‌లో జరగబోయే మూసినది పరివాహక ప్రాంత రైతుల సమావేశానికి పెద్ద ఎత్తున్న తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలి

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నాయకత్వంలో భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి సమక్షంలో జరగనున్న ఈ మూసి ప్రక్షాళన గురించి చర్చించి ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టేందుకు రైతులాంత ఏకమై ఈ సమావేశంలో పాల్గొనాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ. మూసినది జీవనది అన్నారు. పది సంవత్సరాలు గత ప్రభుత్వం మూసి నది గురించి ఊసే ఎత్తాలేదన్నారు.మూసి ప్రక్షాళన ను పది సంవత్సరాలుగా విస్మరించారన్నారు. రైతులకు సంబంధించిన పంటలు, కూరగాయలు, పాలు కొనలేని పరిస్థితి ఏర్పడిందని అందుకే ఇప్పటి ప్రజాప్రభుత్వం మూసిప్రక్షాళన కు నిధులు కేటాయించి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేస్తున్న మూసిప్రక్షాళన కు రైతులంతా సహకరించాలన్నారు.ఇంత మంచి పని చేస్తున్న రేవంత్ రెడ్డి పై ప్రతిపక్షాలు అనేక రకాలుగా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఈ ప్రాంత ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సమక్షంలో,ఎమ్మెల్యేలాంత కలసి ప్రభుత్వనికి అండగా ఉంటూ..మూసి ప్రక్షాళనలో భాగమై మూసీ నది నీళ్లను కొబ్బరి నీళ్లలాగా చేస్తామని తెలిపారు.




## దేవాపూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సిపి ఎం. శ్రీనివాస్

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 4 2024 (వాయిస్ టుడే) : రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి సబ్ డివిజన్ మందమర్రి సర్కిల్ పరిధిలోని దేవాపూర్ పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్ (ఐజి) ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్లను చేరుకున్న సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ల పరిసరాలను పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి అని సూచించారు. పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ లోని సిసిసి పిటిషన్ లను వాటి రికార్డ్ లను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ అధికారుల సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ఇక్కడ ఉండే ప్రజల, ఫ్యాక్టరీల గురించి, కాలనీ, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా ఉన్నాయని, ట్రాఫిక్ సమస్యలు, లా అండ్ ఆర్డర్ సమస్యలు, క్రైమ్ నియంత్రణ చర్యలు, సిసి కెమెరాల ఏర్పాటు గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రతి గ్రామం లో ఒక ఇన్ఫర్మేషన్ వ్యవస్థ ను ఏర్పాటు చేసుకోవాలి. ప్రజలు, యువత తో మంచి సత్సంబంధాలు కలిగి ఉండాలి ఏదైనా సమాచారం వచ్చిన వెంటనే స్పందించి సంఘటన స్థలానికి వెళ్ళాలి అని సూచించారు. యువత భవిష్యత్తు కోసం ఉద్యోగాల కోసం ప్రయత్నం చేసేవారికి పోలీస్ తరుపున ఎప్పుడు అండగా ఉండాలి అన్నారు. బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు. వారి తో అక్కడ పరిస్థితి కంట్రోల్ కానప్పుడు వెంటనే ఎస్ఐ కి, సిబ్బందికి సమాచారం అందించి వెంటనే పిలిపించుకోవాలన్నారు. బ్లూ క్లోట్స్, పెట్రోలింగ్ కార్ సిబ్బంది విసబుల్ పోలిసింగ్ నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ అధికారులతో కలిసి సిపి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ఎస్ఐ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.